


www.tharanam.net

# తరణం

# THARANAM

POSTAL REG-NUMBER CDP/035/2023-2025

RNI NO APTEL/2016/69526


**తరణం శుభమస్తు**

ఆదివారం మార్చి 03,2024

శ్రీ శోభకృత్ నామ సంవత్సరంఉత్తరాయణం - శిశిర ఋతువుమాఘ మాసం - బహళ పక్షంతిథి:అష్టమి తె3.25 వరకువారం:ఆదివారం(భానువాసరే) నక్షత్రం:అనూరాధ ఉ 11.18వరకుయోగం:హర్షణం మ1.16 వరకు కరణం:బాలువ మ3.29 వరకు తదుపరి కౌలువ తె3.25 వరకువర్జ్యం:సా 4.58 - 6.35దుర్ముహూర్తము:సా4.29 - 5.16అమృతకాలం:రా2.40 - 4.17 రాహుకాలం:సా4.30 - 6.00 యమగండ/కేతుకాలం:మ12.00 - 1.30 సర్వేజనా సుఖినో భవంతు -శుభమస్తు

వి మల్లికార్జున స్వామి


సంపుటి : 08 సంచిక : 157 వైఎస్ఆర్/కడప ఆదివారం 03 మార్చి 2024 ఎడిటర్.. నీలం ఆంజనేయ రెడ్డి పేజీలు :08 వెల: రూ. 4.00

Vol : 08 Issue : 157 YSR/KADAPA Sunday, 03 March 2024 Editor. Neelam .Anjaneya Reddy Pages:08 Rs. 4.00


# ప్రధాని మోదీతో బిల్‌గేట్స్ భేటీ

దిల్లీ: మార్చి 02 (తరణం బ్యూరో)భారత పర్యటనలో ఉన్న మైక్రోసాఫ్ట్ సహ వ్యవస్థాపకుడు బిల్ గేట్స్ ప్రధాని నరేంద్ర మోదీతో సమావేశమయ్యారు. ప్రజా శ్రేయస్సు కోసం కృత్రిమ మేధ, వ్యవసాయం, ఆరోగ్య రంగంలో ఆవిష్కరణలు, మహిళల భాగస్వామ్యంతో అభివృద్ధి తదితర అంశాలను చర్చించారు.మోదీని కలవడం ఎప్పుడూ స్ఫూర్తిదాయకంగా ఉంటుందని బిల్ గేట్స్ 'ఎక్స్'లో పోస్ట్ చేశారు. దానిపై స్పందించిన మోదీ.. ఇది నిజంగా అద్భుతమైన సమావేశమని పేర్కొన్నారు. భూగ్రహాన్ని మెరుగుపరిచేలా, ప్రపంచవ్యాప్తంగా లక్షల మంది వ్యక్తులను శక్తిమంతం చేసే రంగాల గురించి చర్చించడం ఆనందంగా ఉంటుందని పేర్కొన్నారు. కేంద్రమంత్రులు జైశంకర్, మన్‌సుఖ్ మాండవీయలతోనూ బిల్ గేట్స్ భేటీ అయ్యారు. ఆరోగ్యం, విద్య, మహిళల ఆర్థిక సాధికారత వంటి అంశాలపై చర్చించారు. ఆరోగ్య మైత్రి, క్యూబ్ భీష్మ్ వంటి డిజిటల్ హెల్త్ ఆవిష్కరణలను ఆయన ప్రశంసించారు. పిల్లల పోషణ, శ్రేయస్సు కోసం కేంద్రం అమలు చేస్తున్న పోషణ్ కార్యక్రమం స్ఫూర్తిదాయకంగా ఉందని పేర్కొన్నారు.ఐక్యతా విగ్రహ సందర్శనఏక్తా నగర్: గుజరాత్‌లోని నర్మదా జిల్లా ఏక్తా నగర్‌లో ఉన్న ఐక్యతా విగ్రహాన్ని బిల్ గేట్స్ శుక్రవారం సందర్శించారు. 182 అడుగుల ఆ సర్దార్ వల్లభ్ భాయ్ పటేల్ విగ్రహాన్ని



ఓ ఇంజినీరింగ్ అద్భుతంగా అభివర్ణించారు. ఆతిథ్యానికి ధన్యవాదాలని సందర్శకుల పుస్తకంలో రాశారు. విగ్రహం నిర్మించిన తీరును అధికారులు ఆయనకు వివరించారు.

# దేశాభివృద్ధిలో మహిళల శకం:

## ముర్ము




బెర్హంపూర్: మార్చి 02 (తరణం బ్యూరో)దేశాభివృద్ధిలో మహిళల శకం మొదలైందని రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము అన్నారు. జాతి నిర్మాణంలో నేడు బాలికలు అన్ని రంగాల్లో కీలకంగా మారారని, ఈ పరిణామం ఎంతో ప్రోత్సాహకరమైందని పేర్కొన్నారు.గంజాం జిల్లాలోని బెర్హంపూర్ యూనివర్సిటీ 25వ స్నాతకోత్సవంలో రాష్ట్రపతి ముర్ము ప్రసంగించారు.సాహిత్యం, సంస్కృతి, సంగీతం వంటి రంగాల్లో మహిళ భాగస్వామ్యం ప్రశంసనీయమని తెలిపారు. 'సైన్స్, టెక్నాలజీ మొదలుకొని పోలీసు, ఆర్మీ వరకు ప్రతి రంగంలోనూ మన కుమార్తెల సామర్థ్యం కనిపిస్తోంది. ఇప్పుడు మనం మహిళాభివృద్ధి దశ నుంచి మహిళల సారథ్యంలో అభివృద్ధి వైపు పయనిస్తున్నాం'అని రాష్ట్రపతి తెలిపారు.

# కరువు కోరల్లో గాజా.. బైడెన్ కీలక ప్రకటన



వాషింగ్టన్: మార్చి 02 (తరణం బ్యూరో) ఇజ్రాయెల్‌తో యుద్ధం కారణంగా కరువుతో అల్లాడుతున్న పాలస్తీనాలోని గాజా వాసులను ఆదుకునేందుకు అమెరికా సిద్ధంగా ఉందని ఆ దేశ అధ్యక్షుడు జో బైడెన్ తెలిపారు.ఈ మేరకు ఆయన వాషింగ్టన్‌లో శుక్రవారం మీడియాతో మాట్లాడారు. ఇక నుంచి విమానాల ద్వారా గాజాలో ఆహార పొట్లాలు జార విడుస్తామని ప్రకటించారు.ముందుగా అమెరికాకు చెందిన మిలిటరీ విమానాలు గాజాలో 'రెడీ టు మీల్' పొట్లాలను ఎయిర్ డ్రాప్ చేయనున్నాయి. రెండు రోజుల క్రితం గాజాలో తిండి పొట్లాల కోసం ఎగబడ్డ వారిపై ఇజ్రాయెల్ సైన్యం విచక్షణారహితంగా కాల్పులు జరిపిన విషయం తెలిసిందే. ఈ కాల్పుల్లో 100 మందికిపైగా మృత్యువాత పడగా 700 మంది దాకా గాయపడ్డారు. ఈ దారుణ ఘటన నేపథ్యంలో గాజాలో విమానాల ద్వారా ఆహారపొట్లాలు జార విడుస్తామని బైడెన్ ప్రకటన చేయడం ప్రాధాన్యం సంతరించుకుంది.ఆహారపొట్లల పంపిణీ ఇక నిరంతరం సాగుతుందని వైట్‌హౌజ్ ప్రతినిధి ఒకరు తెలిపారు. జోర్డాన్, ఫ్రాన్స్ దేశాలు ఇప్పటికే గాజాలో ఆహారపొట్లాలను విమానం ద్వారా పలుమార్లు జారవిడిచాయి. గాజా సరిహద్దులు తెరచుకుని రోడ్ ట్రాన్స్‌పోర్ట్ ద్వారా సాయం పంపాల్సిందే తప్ప విమానాల ద్వారా ఆహార పొట్లాలు జార విడవడం పెద్ద ప్రభావం చూపదని పేరు చెప్పడానికి ఇష్టపడని అమెరికా అధికారి ఒకరు వ్యాఖ్యానించడం గమనార్హం. గాజాస్ట్రిప్‌లో కనీసం 5లక్షల76వేల మంది కరువుకు ఒక్క అడుగు దూరంలో ఉన్నారని ఐక్యరాజ్యసమితి గణాంకాలు వెల్లడిస్తున్నాయి.

# ట్రాక్టర్‌తో తొక్కించి ఆమె ప్రాణాలు తీయడం కలచివేసింది:

## లోకేశ్



అమరావతి: మార్చి 02 (తరణం బ్యూరో)మంచి నీళ్లు అడిగితే ట్రాక్టర్‌తో తొక్కించి చంపేస్తారా? అని తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. పల్నాడు జిల్లాలోని మాచర్లలో ఆటవిక రాజ్యం నడుస్తోందని విమర్శించారు.

నీళ్లు పట్టుకోడానికి వచ్చిన ఓ ఎస్టీ మహిళను వైకాపా సర్పంచి అనుచరుడు ట్రాక్టరుతో ఢీకొట్టి చంపేసిన ఘటనపై లోకేశ్ తీవ్రస్థాయిలో మండిపడ్డారు.ట్యాంకర్ వద్దకు వచ్చిన సామినిబాయి(50)ని వైకాపా సైకో చంపేశాడు. ట్రాక్టర్‌తో తొక్కించి అత్యంత కిరాతకంగా ఆమె ప్రాణాలు తీయడం కలచివేసింది. నీటి కోసం వచ్చిన మహిళను తెదేపాకు చెందిన వ్యక్తివంటూ బెదిరించారు. నీటితో పార్టీలకు సంబంధమేంటని ప్రశ్నించడమే ఆమె చేసిన నేరమా? ఇలాంటి ఘటనలు చూస్తుంటే.. మనం ఉన్నది రాతియుగంలోనా అనే అనుమానం కలుగుతోంది. ఊరంతా చూస్తుండగానే మూడుసార్లు ట్రాక్టర్‌తో తొక్కించి చంపేశారు. కావాలని చేసినప్పటికీ.. డ్రైవింగ్ రాకపోవడం వల్ల ప్రమాదం జరిగిందని కేసు నమోదు చేస్తారా? పతనమైన పోలీసు వ్యవస్థకు ఇది పరాకాష్ఠ కాదా?" అని లోకేశ్ నిలదీశారు.

# తెదేపాలో చేరిన వైకాపా ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్

హైదరాబాద్: మార్చి 02 (తరణం బ్యూరో)వైకాపాకు మరో షాక్ తగిలింది. మైలవరం వైకాపా ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ తెదేపాలో చేరారు. శనివారం ఉదయం హైదరాబాద్‌లోని తెదేపా అధినేత చంద్రబాబు నివాసానికి కృష్ణప్రసాద్ వెళ్లారు.అక్కడే ఆయన సమక్షంలో పార్టీలో చేరారు. వసంత కృష్ణప్రసాద్‌కు కండువా కప్పిన చంద్రబాబు.. సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఆయనతో పాటు మైలవరం నియోజకవర్గానికి చెందిన ఒక ఎంపీపీ, ఇద్దరు వైస్ ఎంపీపీలు, 12 మంది సర్పంచ్‌లు, ఆరుగురు ఎంపీటీసీ సభ్యులు, ఏడుగురు సొసైటీ అధ్యక్షులు, ఇద్దరు మండల పార్టీ అధ్యక్షులు, నలుగురు కౌన్సిలర్లు పార్టీలో చేరారు.తెదేపాలో చేరిన అనంతరం వసంత కృష్ణప్రసాద్ మీడియాతో మాట్లాడారు. "సంక్షేమం.. అభివృద్ధి.. ఈ రెండింటినీ ముందుకు తీసుకెళ్లాల్సిన అవసరం ఉంది. ఆ సత్తా చంద్రబాబుకే ఉంది. ఏపీ ప్రగతి మార్గంలో ముందుకు వెళ్లాలి.. పరిశ్రమలు రావాలి.. యువతకు ఉద్యోగాలు రావాలి.. ఇవన్నీ తెదేపా అధినేత వల్లే సాధ్యం అవుతుంది. అందుకే పార్టీలో చేరాను. మైలవరం నియోజకవర్గంలో గడచిన నాలుగున్నరేళ్ల కాలంలో వైకాపా ఎమ్మెల్యేగా పార్టీ నిర్మాణం, అభివృద్ధికి ఎంతో కృషి చేశా. కానీ పార్టీలో ప్రాధాన్యత లభించలేదు. నేను ఎమ్మెల్యే అయ్యాక.. నియోజకవర్గానికి సంబంధించి వివిధ అభివృద్ధి పనుల కోసం నిధులు కేటాయించాలని సీఎంకు వినతులు ఇచ్చా. ప్రభుత్వం ఒక్క రూపాయి



కూడా కేటాయించలేదు. నియోజకవర్గ అభివృద్ధి కోసమే తెదేపాలో చేరానని పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ దృష్టికి తీసుకెళ్లాను. తప్పకుండా కేటాయిస్తామని హామీ ఇచ్చారు. చంద్రబాబు నాయకత్వంలో ఆంధ్రరాష్ట్ర పునర్నిర్మాణం కోసం కృషి చేస్తా" అని తెలిపారు.

# అర్హులైన జర్నలిస్టులకు ఇంటి స్థలాలు.. జేఎన్‌జే స్థలాలపై నిమిషంలో సంతకం:

## రేవంత్ హామీ

హైదరాబాద్: మార్చి 02 (తరణం బ్యూరో) రాష్ట్రంలో అర్హులైన జర్నలిస్టులందరికీ ఇంటి స్థలాలు ప్రభుత్వం సమకూరుస్తుందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి హామీ ఇచ్చారు. జవహర్‌లాల్ నెహ్రూ జర్నలిస్టుల(జేఎన్‌జే) హౌసింగ్ సొసైటీకి సంబంధించి ఇళ్ల స్థలాల అప్పగింతపై రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, రాష్ట్ర మీడియా అకాడమీ ఛైర్మన్ కె.శ్రీనివాస్‌రెడ్డితో జేఎన్‌జే ప్రతినిధులు చర్చించి ఒక రోడ్‌మ్యాప్‌తో తన దగ్గరకు వస్తే ఒక్క నిమిషంలో సంబంధిత ఫైలుపై సంతకం చేస్తానని ముఖ్యమంత్రి చెప్పారు.రాష్ట్రంలో ఏ సంస్థకు నామినేటెడ్ ఛైర్మన్ నియమించకుండా కేవలం మీడియా అకాడమీకే శ్రీనివాస్‌రెడ్డిని ఛైర్మన్‌గా నియమించామంటే తమ ప్రభుత్వం జర్నలిస్టులకు ఎంత ప్రాధాన్యం ఇస్తుందో స్పష్టమవుతోందని అన్నారు. శుక్రవారం సాయంత్రం జేఎన్‌జేలో సభ్యులైన అన్ని పత్రికల, టీవీ మీడియాకు చెందిన ప్రతినిధులు సచివాలయంలో ముఖ్యమంత్రిని కలిశారు.జేఎన్‌జేకు కేటాయించిన ఇళ్ల స్థలాల అప్పగింత ప్రక్రియ వంద రోజుల్లోగా మొదలుపెడతానన్న హామీని అమలు చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు. సొసైటీకి 16 ఏళ్ల కిందట కాంగ్రెస్ ప్రభుత్వమే నిజాంపేట, పేట్‌బషీరాబాద్‌లో 70 ఎకరాల



స్థలాన్ని జేఎన్‌జేకు కేటాయించిందని ప్రతినిధులు సీఎంకు తెలిపారు. ఆ తరువాత జరిగిన పరిణామాలతో సొసైటీకి స్థలాన్ని అప్పగించాలని సుప్రీంకోర్టు ఆదేశాలిచ్చినా గత ప్రభుత్వంలో ఈ తీర్పు అమలుకాలేదన్నారు. ఇప్పటి వరకు ఈ స్థలాన్ని కాపాడుకుంటూ వచ్చామని వారు వివరించారు. ఈ సందర్భంగా రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్రంలో అర్హులైన మిగిలిన జర్నలిస్టులకు కూడా స్థలాలు ఇచ్చే విషయంలో మీడియా అకాడమీతో చర్చించి కార్యాచరణ రూపొందిస్తే వారికి కూడా స్థలాలను ఇస్తామని పేర్కొన్నారు. జర్నలిస్టుల ఆరోగ్యభద్రతా కార్డులతోపాటు ఇతర సమస్యలపైనా దృష్టిసారించామని తెలిపారు. సమావేశంలో ఉన్న మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ.. సీఎం ఆదేశాలకు అనుగుణంగా స్థలాల విషయంలో వెంటనే నిర్ణయం తీసుకుంటామని హామీ ఇచ్చారు. ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

# ఫిబ్రవరిలో శ్రీవారి హుండీ ఆదాయం రూ.111.71 కోట్లు



తిరుమల: మార్చి 02 (తరణం బ్యూరో)తిరుమలలో శనివారం నిర్వహించిన తితిదే డయల్ యువర్ ఈవో కార్యక్రమంలో ఈవో ఏవీ ధర్మారెడ్డి మాట్లాడారు. ఫిబ్రవరి నెలలో తిరుమల శ్రీవారిని దర్శించుకున్న భక్తుల సంఖ్య, విక్రయించిన శ్రీవారి లడ్డూ ప్రసాదం, అన్నప్రసాదం, కల్యాణకట్ట, హుండీ ఆదాయం తదితర వివరాలను తెలిపారు.10.06 లక్షల మంది భక్తులు స్వామివారిని దర్శించుకున్నారని, 95.43 లక్షల లడ్డూలను విక్రయించినట్లు, 43.61 లక్షల మంది భక్తులు అన్నప్రసాదం స్వీకరించారని, 6.56 లక్షల మంది భక్తులు స్వామివారికి తలనీలాలు సమర్పించినట్లు వివరించారు. కాగా ఫిబ్రవరి నెలలో తిరుమల శ్రీవారి హుండీ ఆదాయం రూ.111.71కోట్లు వచ్చినట్లు తెలిపారు.

# సమాజ్వాది పార్టీ గెలుపు కోసం శాయశక్తుల కృషి చేస్తా

## పులివెందుల నియోజకవర్గం ఇంచార్జ్ ఆదిమూలం రాధ



సిద్ధవటం మార్చి 2(పత్తి శ్రీనివాసులు తరణం విలేఖరి) సమాజ్వాది పార్టీ గెలుపు కోసం శాయశక్తుల కృషి చేస్తానని పులివెందుల నియోజకవర్గ ఇన్చార్జి ఆదిమూలం రాధ పేర్కొన్నారు సిద్ధవటంలో శుక్రవారం సాయంత్రం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ వైసీపీ పాలనపై రాష్ట్ర ప్రజలు విసిగి వేసారి పోయారని కొత్త ప్రభుత్వం కోసం ఎదురుచూస్తున్నారని జరగబోయే ఎన్నికల్లో సమాజ వాది పార్టీ అత్యధిక మెజారిటీతో గెలిపించాలని పిలుపునిచ్చారు సమాజవాది పార్టీ కడప జిల్లా అధ్యక్షులు భవనాసి వెంకటసుబ్బరాయుడు ఆదేశాల మేరకు నియోజకవర్గంలో పర్యటించడం జరుగుతుందని ప్రతి గ్రామంలో ప్రజల సమస్యలను మౌలిక వసతులను అడిగి తెలుసుకుంటామని వారికి అండగా ఉంటామని ప్రజల సమస్యలపై పోరాటం సాగిస్తామని ప్రతి ఒక్కరు సమాజవాది పార్టీని ఆదరించాలని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరుతున్నామన్నారు మంచి పాలన రావాలంటే సమాజవాది పార్టీని గెలిపించాలని కోరారు ఈ కార్యక్రమంలో కార్యకర్తలు అంజలి గంగాధర్ లక్ష్మీదేవి ఆంజనేయులు కిరణ్ కుమార్ చంద్రావతి తదితరులు పాల్గొన్నారు

# రైతులు పంట వివరాలు ప్రచురిస్తాం తప్పు ఒప్పులుంటే సరి చేసుకోండి..

## వ్యవసాయ శాఖ అధికారిణి హైమావతిజి



నెల్లూరు మార్చి 2(తరణం బ్యూరో )పంట నమోదులో తప్పు ఒప్పులుంటే సరిచేసుకోవాలని రైతులకు మండల వ్యవసాయాధికారిణి హైమావతి సూచించారు.సైదాపురంలోని రెండో రైతు భరోసా కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె పాల్గొని రైతులకు పలు సూచనలిచ్చారు.సైదాపురంలోని రెండో రైతు భరోసా కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మండల వ్యవసాయాధికారిణి హైమావతి మాట్లాడుతూ... రబీ సీజన్ కు సంబంధించి రైతుల పంట వివరాల ముసాయిదా సిద్దమైందన్నారు. ఈ వివరాలను ప్రచురిస్తామని, రైతులు పరిశీలించి అందులో తప్పు ఒప్పులుంటే సరి చేసుకోవాలని సూచించారు. వ్యవసాయ శాఖ అదికారుల సూచనల మేరకు పంటలు వేయాలని, తెగుళ్ళ రాకుండా తగిన మోతాదులో మందులు వాడాలని ఆమె వివరించారు. ఇంకా మరికొందరు మాట్లాడారు. ఈ సమావేశంలో ఉప సర్పంచి శివకుమార్ యాదవ్, వ్యవసాయ శాఖ సహాయకులు పుష్ప, తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర మైనారిటీ ఉపాధ్యక్షునిగా షేక్ ఇస్మాయిల్.



కమలాపురం, మార్చి 2(తరణం విలేఖరి)కమలాపురం పట్టణానికి చెందిన షేక్ ఇస్మాయిల్ (దర్గా-ఇ-గఫారియా) ని వైసీపీ రాష్ట్రమైనారిటీఉపాధ్యక్షునిగా నియమించినట్లు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కేంద్ర కార్యాలయం నుంచీ ఉత్తర్వులు వచ్చాయి. కాగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాపై నమ్మకం ఉంచి పదవి ఇచ్చిన ముఖ్య మంత్రి జగన్ మోహన్ రెడ్డి, ఎమ్మెల్యే రవీంద్ర నాద్ రెడ్డి లకు ధన్యవాదాలు తెలిపారు.

# పార్టీ పదవులకు వన్నెతేవాలి ఎమ్మెల్యే రవీంద్ర నాథ్ రెడ్డి .



కమలాపురం, మార్చి 2(తరణం విలేఖరి) శనివారంకమలాపురం లోని వైఎస్ఆర్సిపి పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే రవీంద్రనాథ్ రెడ్డి మీడియా సమావేశంలోఎమ్మెల్యే రవీంద్రనాథ్ రెడ్డి మాట్లాడుతూ కమలా పురం నియోజకవర్గ నాయకులు పార్టీకి చేసిన సేవలను గుర్తిం చి పార్టీ అధిష్టానం పలు పదవులను కట్టబెట్టింది.వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మైనారిటీ సెల్ వైస్ ప్రెసిడెంట్ గా ఇస్మాయిల్ సాహెబ్ కు పదవి వరించినట్లు తెలిపారు.పార్టీ అధిష్టానం వైయస్ జగన్మోహన్ రెడ్డి వీరు చేసిన సేవలను గుర్తించి పదవులను ఇవ్వడం సంతోషకరం. వైయస్ జగన్మోహన్ రెడ్డి వీరిపై పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా పార్టీకి వన్నె తెచ్చే విధంగా పార్టీ అభివృద్ధికి కృషి చేస్తారని ఆశిస్తున్నా నని ఎమ్మెల్యే పి రవీంద్రనాథ్ రెడ్డి అన్నారు.

# జిల్లాలో ఎంఎస్ఎంఇ సర్వేను విజయవంతం చేయాలి

## అవగాహన పోస్టర్లను విడుదల చేసిన కలెక్టర్ హరి నారాయణన్




నెల్లూరు, మార్చి2(తరణం బ్యూరో )జిల్లాలో ఈనెల 20వ తేది వరకు నిర్వహించనున్న ఎంఎస్ఎంఇ సర్వేను విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఎం హరి నారాయణన్ పిలుపునిచ్చారు. స్థానిక కలెక్టరేట్ లో ఈనెల 20వ తేదీ వరకు నిర్వహించే ఎంఎస్ఎంఇ అవగాహన పోస్టర్లను జిల్లా కలెక్టర్ హరి నారాయణన్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. చిన్న, మధ్యతరహా పరిశ్రమల పనితీరును మెరుగు పరిచి డేటాబేస్ అభివృద్ధి పరిచేందుకు ఈనెల 20 వ తేదీ వరకు జిల్లాలో ఎంఎస్ఎంఇ సర్వే జరుగుతుందన్నారు. ఈ సర్వే వలన వివిధ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. పరిశ్రమల శాఖ జి.ఎం.సుధాకర్ మాట్లాడుతూ.. మహిళలు, ఎస్సీ, ఎస్టీ వర్గాల వారు పరిశ్రమల నైపుణ్యాన్ని అభివృద్ధి పరచడం, సర్వేలో గుర్తించిన నమోదుకాని ఎంఎస్ఎంఇలకు అవగాహన సదస్సులు నిర్వహించి తగు సహకారం అందిస్తారన్నారు. ఈ సర్వేను జిల్లాలోని గ్రామీణ ప్రాంతాల్లో ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, పట్టణ ప్రాంతాల్లో అమెనెటీ సెక్రటరీలు చేస్తారన్నారు.వీరికి శిక్షణ ఇవ్వడం జరిగిందని,సర్వే ఈ రోజు నుండి ప్రారంభ మైందని తెలిపారు.ఎంపిడిఓలు, మున్సిపల్ కమీషనర్ల ద్వారా ఈ సర్వే పురోగతిని పర్యవేక్షించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ సుధాకర్, డిఆర్డిఎ పిడి సాంబశివారెడ్డి, తదితర అధికారులు పాల్గొన్నారు.

# ప్రతిఒక్కరూ నిబద్ధతతో ఎస్ ఎస్ సి పరీక్షలు నిర్వహించాలి

- -అవాంఛనీయ ఘటనలకు అవకాశం ఇవ్వకూడదు.
- -నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించే వారిపై చర్యలుతప్పవు.
- -జిల్లా ఎస్ ఎస్ సి పరీక్షల అబ్జర్వర్ ఎం వి కృష్ణా రెడ్డి.






కడప, చిన్న చౌక్, మార్చి-02-(తరణం విలేఖరి)-ఎస్ ఎస్ సి పరీక్షలను ప్రతిఒక్కరూ నిబద్ధతతో నిర్వహించాలని, ఎక్కడ ఎటువంటి అవాంఛనీయ ఘటనలకు చోటివ్వకుండా 2023-24 ఎస్ ఎస్ సి పబ్లిక్ పరీక్షలను నిర్వహించాలని జిల్లా ఎస్ ఎస్ సి పరీక్షల అబ్జర్వర్ ఎం వి కృష్ణారెడ్డి ఆదేశించారు.శనివారం జిల్లాపరిషత్ సర్వసభ సమావేశ భవనంనందు జిల్లావిద్యాశాఖ అధికారిని మర్రెడ్డి అనురాధ అధ్యక్షతన జిల్లాలో ఎస్ ఎస్ సి పరీక్షల చీఫ్ సూపర్నెంట్స్, డిపార్ట్మెంటల్ ఆఫీసర్స్ ఒక్కరోజు శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎం వి కృష్ణారెడ్డి మాట్లాడుతూ గతసంవత్సరం ఎస్ ఎస్ సి పరీక్షలు ప్రశాంతంగా జరిగాయని, ఈ సంవత్సరంకూడా ఎక్కడ, ఎటువంటి అవాంఛనీయ ఘటనలకు చోటుఇవ్వకుండా చీఫ్ సూపరెండెంట్లు, డిపార్ట్మెంటల్ ఆఫీసర్లు నిబద్ధతగా పనిచేస్తూ ప్రశాంత వాతావరణంలో పబ్లిక్ పరీక్షలు జరిగేవిధంగా చూడాలని ఆదేశించారు. నిబంధనలకు ఎవరైనా విరుద్ధంగా వ్యవహరించినట్లయితే వారిపై తప్పక చర్యలు ఉంటాయని ఆయన హెచ్చరించారు. అనంతరం జిల్లావిద్యాశాఖ అధికారిని మాట్లాడుతూ చీఫ్ సూపరెండెం ట్లు, డిపార్ట్ మెంటల్ ఆఫీసర్లు సమన్వయంతో పరీక్షాకేంద్రాలలో పరీక్షలను విద్యార్థులకు ఎక్కడ ఇబ్బంది కలగకుండా నిర్వహించాలని ఆదేశించారు. కేటాయించిన సెంటర్లలో ముందుగా పూర్తి స్థాయి వసతులు ఉన్నాయో, లేవో పర్యవేక్షణ చేసుకొని లేనట్లయితే వెంటనే సరిచేసుకోవాలని ఆదేశించారు. ఇన్విషిలేటర్స్, నాన్ టీచింగ్ సిబ్బంది పరీక్షాసమయంలో ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా పరీక్షాకేంద్రాల్లో వ్యవహరించే విధంగా చూడాలని ఆదేశించారు.అనంతరం పి పి టి ప్రజెంటేషన్ ద్వారా వివరించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో ఉపవిద్యాశాఖ అధికారి రాజగోపాల్ రెడ్డి, కడప మండల విద్యాశాఖ అధికారి పాలెం నారాయణ, డి సి ఇ బి సెక్రటరీ శంకరయ్య, జిల్లాలోని మండల విద్యాశాఖ అధికారులు,డీఈఓ కార్యాలయ సూపరెండెంట్ బాదుల్లా, పరీక్షల విభాగం సీనియర్ అసిస్టెంట్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలను సందర్శించిన ఐ బి టీమ్

- -విద్యా విధానాలు, వసతుల పర్యవేక్షణ.
- -జగనన్న గోరుముద్ద విధివిధానాల పర్యవేక్షణ.
- -తరగతిగదిలో ఉపాధ్యాయుల మినిట్స్ నోట్ చేసుకున్న ఐబి టీం.
- -విద్యార్థులతో ఇంటరాక్షన్ అయిన ఐ బి (ఇంటర్నేషనల్ బాకాలారియట్) టీమ్.
- -విద్యార్థులతో ఇంటరాక్షన్ అయిన ఐ బి (ఇంటర్నేషనల్ బాకాలారియట్) టీమ్.






కడప, చిన్న చౌక్, మార్చి-02-(తరణం విలేఖరి)-శనివారం ఐ బి (ఇంటర్నేషనల్ బాకాలారియట్) టీమ్ సభ్యులువెంబ్రీ గ్రీన్(అమెరికా వాషింగ్టన్ డీసీ మరియు ఐ బి కరికులం రూపకల్పనలో సీనియర్ మేనేజర్), ఎరిక్ బాబర్ (ఇంగ్లాండ్) (ఐ బి పర్సన్ డెవలప్మెంట్ ప్రత్యేక అధికారి), వై గిరిబాబు యాదవ్ ఎస్ సి ఇ ఆర్ టి స్టేట్ కోఆర్డినేటర్ ఐ బి కరికులం ఆంధ్రప్రదేశ్ లు శనివారం కడప నగరంలోని నగరపాలక ఉన్నత పాఠశాల మెయిన్ పాఠశాలను పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి నాగమణి ఆధ్వర్యంలో పరిశీలించారు.ముందుగా 8, 9వ తరగతులలో విద్యార్థులకు ఐ ఎఫ్ పి దానిద్వారా జరుగుతున్న విద్యావిధానాన్ని తరగతిగదిలో విద్యార్థుల సమక్షంలో కూర్చుని ఉపాధ్యాయులు బోధనాభ్యసన ప్రక్రియ మినిట్స్ ద్వారా నోట్ చేసుకోవడం జరిగింది.సైన్స్ ల్యాబ్ లో ప్రదర్శించిన ప్రాజెక్టులను వాటి ఉపయోగాలను సైన్స్ ఉపాధ్యాయులద్వారా విద్యార్థులకు ఏ విధంగా నేర్పిస్తున్నారనే విషయంపై మినిట్స్ నోట్ చేసుకోవడం జరిగింది.జగనన్న గోరుముద్దద్వారా విద్యార్థులకు అందిస్తున్న నాణ్యమైన భోజనాన్ని స్వయంగా పరిశీలించి అందులోని క్వాలిటీని మినిట్స్ లో నోట్ చేసుకోవడం జరిగింది. మనబడి నాడు నేడు ద్వారా ప్రభుత్వ పాఠశాలలో కల్పిస్తున్న వసతులను, విద్యార్థులకు మంచినీళ్లు అందించే ఆర్ ఓ ప్లాంటు వాటి ఉపయోగాలు పాయింట్స్ వైజ్ నోట్ చేసుకోవడం జరిగింది. ప్రేరణబుక్కు ఆవశ్యకత, విద్యార్థులకు ఉపయోగపడే విధానాన్ని, వాటిని తయారు చేసిన, అందించిన విధివిధానాలను అడిగి మినెట్స్ నందు నోట్ చేసుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాగమణి, ఉపాధ్యాయులు దామోదర్, రవిశంకర్, రమేష్, సత్తార్,లక్ష్మి సి ఆర్ ఎం టి కృష్ణా తదితరులు పాల్గొన్నారు.

# నేడే అపుస్మా అన్నమయ్య జిల్లా సర్వ సభ్య సమావేశం.

## ఎమ్మెల్సి లు, రాష్ట్ర నాయకులు రాక. జయప్రదం చేయాలని జిల్లా అధ్యక్షులు రఘు నాధ రెడ్డి పిలుపు.




మదనపల్లె మార్చి 2, ( బి.శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) :నేడే అపుస్మా అన్నమయ్య జిల్లా సర్వ సభ్య సమావేశం జరగనున్నదని, జిల్లా లోని అన్ని నియోజక వర్గాల నుండి పెద్ద సంఖ్య లో ప్రతినిధులు హాజరై జయప్రదం చేయాలని జిల్లా అధ్యక్షులు రఘు నాధ రెడ్డి పిలుపు నిచ్చారు. శనివారం స్థానిక ప్రెస్ క్లబ్ నందు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో ఆయన మాట్లాడుతూ ఈ సమావేశానికి ఎమ్మెల్సి లు రామ చంద్రా రెడ్డి, చంద్ర శేఖర్ రెడ్డి, కల్పలత రెడ్డి తో అపుస్మా రాష్ట్ర నాయకులు హాజరువుతున్నారని పేర్కొన్నారు. ఉదయం 10 గంటలకు స్థానిక బై పాస్ రోడ్డు నందు గల రామ తులసి కళ్యాణ మండపం నందు సమావేశం ప్రారంభ మవుతుందని ప్రకటించారు. అన్నమయ్య జిల్లా ఆవిర్భవించిన తరువాత మొదటి సారిగా జరుగుతున్న సర్వ సభ్య సమావేశం ద్వారా రాష్ట్ర స్థాయి లో జిల్లా ఉనికిని చాటడం తో పాటు అపుస్మా ను మరింత బలోపేతం చేయడానికి దోహద పడాలని కోరారు. అన్ని నియోజక వర్గాల నుండి హాజ రై ఐక్యత చాటాలన్నారు. సంస్థ మనుగడ, అభివృద్ధి తో పాటు విద్యా సంస్థ ల సమస్యలు, విద్యా రంగ సమస్య లపైన చర్చించడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో అపుస్మా ప్రతినిధులు శ్రీనివాసులు, రామ కృష్ణ రెడ్డి, భవాని ప్రసాద్, ఆర్. బాబు, కృష్ణప్ప లు పాల్గొన్నారు.

03.03_Thur-Tharanam 1-8.qxd 3/2/2024 7:32 PM Page 3



# తంబళ్లపల్లి నియోజకవర్గం బిజెపి అభ్యర్థిగా చల్లపల్లి నరసింహారెడ్డి పేరు ప్రకటించాలి.

### పొత్తుల్లో భాగంగా బిజెపి కలిసిన స్వతంత్ర అభ్యర్థిగానైనా బరిలో నిలవాలి. సుదీర్ఘ అనుభవం ఉన్న చల్లపల్లి ఎమ్మెల్యే అయితేనే నియోజకవర్గ సమగ్ర అభివృద్ధి సాధ్యం. బిజెపి నాయకులు, చల్లపల్లి అభిమానులు డిమాండ్.



మదనపల్లె మార్చి 2, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) : తంబళ్లపల్లి నియోజక వర్గంలో రాజకీయ నాయకుడిగా సుదీర్ఘ అనుభవం కలిగిన నేతగా చల్లపల్లి నరసింహారెడ్డి ని బిజెపి అభ్యర్థిగా పార్టీ అధిష్టానం ప్రకటించాలని నియోజకవర్గ బిజెపి పార్టీ నాయకులు, చల్లపల్లి అభిమానులు డిమాండ్ చేశారు. శనివారం మదనపల్లి పట్టణంలో స్థానిక సొసైటీ కాలనీ నందుగల చల్లపల్లి స్వగృహం నందు నియోజకవర్గంలోని బిజెపి నాయకులు చల్లపల్లి అభిమానులు పెద్ద ఎత్తున చేరుకుని ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చల్లపల్లి నరసింహారెడ్డి ఉద్దేశించి పలువురు మాట్లాడుతూ ఉమ్మడి పార్టీలతో బిజెపి కలిసి నడిస్తే స్వతంత్ర అభ్యర్థిగా నైనా ఎన్నికల బరిలో నిలిచిన తమంతా కలసి పనిచేసి గెలిపించు కుంటామని ధీమా వ్యక్తం చేశారు. 1990 నుండి మెదలైన చల్లపల్లి నరసింహ రెడ్డి రాజకీయ ప్రస్థానంలో నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో బలమైన సంబంధాలు కలిగి నిజాయితీగా రాజకీయం చేయడంలో ప్రజల హృదయాలను చురగొన్న నేతగా కొనియాడారు. నియోజకవర్గంలో ప్రతి ఒక్కరితో ను సన్నిహిత సంబంధాలు కలిగిన ఏకైక వ్యక్తి చల్లపల్లి నరసింహారెడ్డి మాత్రమే నని కితాబు నిచ్చారు. గడిచిన రెండు దశాబ్దాలకు పైబడిన కాలంలో నియోజక వర్గాన్ని అభివృద్ధి చేయాలనే సంకల్పంతో ఏ నాయకుడు ముందుకు రావడంలేదని కేవలం డబ్బు హెూదా ను ఉపయోగించి అభ్యర్థులు అయ్యారే తప్ప నియోజక వర్గానికి చేసింది ఏమీ లేదని ఆరోపించారు. గతంలో చల్లపల్లి ఏడాదిపైగా నిర్వహించిన ఆత్మీయ పలకరింపు యాత్రకు అన్ని మండలాల్లో అన్ని వర్గాల ప్రజల నుంచి అనూహ్య స్పందన లభించిందని గుర్తు చేశారు. సోంత నియోజక వర్గం గురించి, ప్రజల అవసరాలు, ఆవశ్యకత గురించి పూర్తి అవగాహన కలిగిన వ్యక్తి ఎవరైనా ఉన్నారంటే అది కేవలం చల్లపల్లి నరసింహారెడ్డి మాత్రమేనని పేర్కొన్నారు. అవినీతికి దూరంగా, నిజాయితీకి మారుపేరుగా చల్లపల్లి నరసింహారెడ్డి రాజకీయ ప్రయాణం కొనసాగిందని వెల్లడించారు. ఆయన జీవిత కాలాన్ని రాజకీయం కోసమే ధార పోశారన్నారు. తంబళ్లపల్లి నియోజకవర్గం లో కొన్నేళ్ల క్రిందట నుంచే సాగునీటి కోసం అనేక పోరాటాలు చేసిన ఫలితంగా నేడు హంద్రీనీవా సాకారం అయిందని గుర్తు చేశారు. తంబళ్లపల్లి నియోజకవర్గాన్ని రక్షించుకోవాలనే ఆకాంక్ష తోటి స్వచ్ఛందంగా కార్యకర్తలు, నాయకులు, అభిమానులు ఆత్మీయ సమావేశానికి తరలిరావడం జరిగిందని ప్రకటించారు. ఈ సమావేశం పై బిజెపి జాతీయ నాయకులు చల్లపల్లి నరసింహ రెడ్డి స్పందిస్తూ తాను బిజెపిలో చేరినప్పటి నుంచి ప్రజలకు అండగా ఉంటూ హత్య, ఫ్యాక్షన్ రాజకీయాలకు దూరంగా, నియోజకవర్గ సమగ్ర అభివృద్ధి కోసం అడుగులు వేయడం జరిగిందని స్పష్టం చేశారు. తన చివరి శ్వాస వరకు నియోజకవర్గ ప్రజలకు అండగా ఉండటమే కాకుండా అభివృద్ధి చేసుకోవడానికి సహకారం అందిస్తానన్నారు. రానున్న రోజుల్లో అందరి అభీష్టం మేరకే తాను నిర్ణయం తీసుకొని ముందడుగు వేయడం జరుగుతుందని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని ఆరు మండలాలకు చెందిన పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కృష్ణ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మీడియా సెంటర్ ప్రారంభం




(విశాఖపట్నం.మార్చి02, తరణం ప్రతినిధి)డా.వి.ఎస్.కృష్ణ ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో ఏర్పాటు చేయబడిన మీడియా సెంటర్ ను కళాశాల విద్యాశాఖ కమిషనర్ డా.పోలా భాస్కర్ ఐ.ఏ.ఎస్.శనివారం కళాశాలలో ప్రారంభించారని కళాశాల ప్రిన్సిపాల్ డా.ఐ. విజయ బాబు తెలియచేశారు. ఈ సందర్భంగా డాక్టర్ పోలా భాస్కర్ ఐ.ఏ.ఎస్. మాట్లాడుతూ కళాశాల విద్యాశాఖ పరిధిలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లో ఎన్.ఆర్.సీ. లుగా గుర్తించబడిన కళాశాలలు అన్నింటిలోనూ కళాశాల అధ్యాపకులు కంటెంట్ అభివృద్ధి కోసం వీటిని ఉపయోగించుకోవలన్న మంచి ఉ ద్దేశ్యంతో ఈవిధమైన స్టూడియోలు ఏర్పాటు చేశామని తెలియచేశారు. వీటితోపాటు కళాశాలలు త్వరలో ఆగ్మెంటెడ్ రియాలిటీ కంటెంట్ అభివృద్ధి కేంద్రాలుగా ఏర్పరచబోతున్నా మని తెలియజేశారు.కళాశాల ప్రిన్సిపాల్ డా.ఐ.విజయ బాబు మాట్లాడుతూ,దృశ్య - శ్రవణ విధానంలో అధ్యాపకులు పాఠ్యాంశాలను బోధిస్తారని, వాటిని కళాశాల యూట్యూబ్ ఛానల్ "వీక్షణ"ద్వారా విద్యార్థులు ఎప్పుడైనా చూడగలరని తెలియచేశారు. ఈ సమావేశంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ డా.పి.జయ. అకడమిక్ కో-ఆర్డినేటర్ డాక్టర్ డి శ్రావణ్ కుమార్,మీడియా సెంటర్ కో ఆర్డినేటర్ డా.టి. సామ్యూల్ డేవిడ్ రాజ్, అధ్యాపకులు డాక్టర్ పోల ఉమామహేశ్వరరావు,డా.జి విజయ ప్రతాప్,డా.శ్రీనివాస ప్రసాద్ లు పాల్గొన్నారు.

# వివేకా హత్య కేసులో సీఎం జగన్ పాత్రపై విచారణ జరగాలి

### -ఆడబిడ్డకు న్యాయం చేయలేని సీఎం రాష్ట్రంలోని అక్కచెల్లెమ్మలకు ఏం న్యాయం చేస్తారు..? -రాయచోటి టీడీపీ నాయకులు మండిపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డి



అన్నమయ్య మార్చి 2( తరణం బ్యూరో)రాజకీయ లబ్ధికోసం వైఎస్ వివేకానంద రెడ్డిని జగన్ ముఠానే హతమార్చిందని, హత్య కేసులో ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి పాత్రపై విచారణ జరిపించాలని రాయచోటి టీడీపీ నాయకులు మండిపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం పట్టణంలోని యస్ఎన్ కాలనీలో వున్న మండిపల్లి భవన్ నందు అయన కార్యకర్తలతో కలిసి మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గొడ్డలి పోటుతోనే బాబాయి చనిపోయారు అని జగన్ రెడ్డి అంత కచ్చితంగా ఎలా చెప్పారని,సీబీఐ విచారణ పిటిషన్ వేస్తానని సునీతమ్మ అంటే జగన్ ఎందుకు ఆపారని ప్రార్థిస్తున్నా అన్నారు. మొదట సీబీఐ విచారణ కోరిన జగన్ రెడ్డి తరువాత వద్దు అనడం వెనుక కారణాన్ని రాష్ట్ర ప్రజలకు చెప్పాలన్నారు.సీఎం అయిన తరువాత జగన్ రెడ్డి సీబీఐ విచారణ పిటిషన్ ను ఎందుకు వెనక్కి తీసుకున్నారో కూడా చెప్పాలన్నారు.బాబాయిని చంపిన అబ్బాయిని జగన్ రెడ్డి రక్షించడం వెనుక ఆంతర్యం ఏమిటని, వివేకా ఎలా చనిపోయారో జగన్ కు తెలుసన్నారు. జగన్ సీఎం కాగానే కేసు విచారణలో పురోగతి ఎందుకు ఆగిపోయిందాని ప్రశ్నించారు. తన తండ్రికి న్యాయం చేయాలని కూతురు పోరాడుతుంటే తమ్ముడిని సీబీఐ అరెస్ట్ చేయకుండా జగన్ అడ్డుపడ్డారన్నారు. హై ప్రొఫైల్ కేసులో కూడా ఇంత జాప్యానికి జగన్ రెడ్డే కారణం అని సునీతమ్మ చెప్పారు. నిజం బయటకు రాకుండా సీఎం ఆపుతున్నారన్నారు. కర్నూలులో అవినాష్ ను అరెస్టు చేయడానికి వస్తే ఉద్రిక్త వాతావరణం సృష్టించింది వైసీపీ నేతలేనని, వైఎస్ సునీత రెడ్డి అడుగుతున్న ప్రశ్నలకు జగన్ రెడ్డి అండ్ కో సమాధానం చెప్పాలన్నారు. వైసీపీ శవ రాజకీయాలు చేయడం మానుకోవాలని, ఇప్పటికైనా ప్యాలెస్ నుంచి జగన్ బయటకు వచ్చి వివేకాను చంపిన నిజం ఒప్పుకోవాలన్నారు. ముఖ్యమంత్రిగా కొనసాగేందుకు జగన్ కు కనీస అర్హత కూడా లేదన్నారు.ఆడబిడ్డకు న్యాయం చేయలేని సీఎం రాష్ట్రంలో ఉన్న అక్కచెల్లెమ్మలకు ఏం న్యాయం చేస్తారని ప్రశ్నించారు.విలువలు, విశ్వసనీయత, మాట తప్పను.. మడమ తిప్పను లాంటి సోది డైలాగులు చెప్పడం ఇకనైనా వైసీపీ నాయకులు ఆపాలన్నారు. వివేకాను చంపిన వారిని వదిలిపెడితే మంచికి చెడుకు అర్థం లేకుండా పోతుందన్నారు. పేదలు, పెత్తందార్లకు మధ్య యుద్ధం కాదు... హంతకులకు, రాష్ట్ర ప్రజలకు మధ్య యుద్ధం అన్నారు. సునీతమ్మ చేస్తున్న న్యాయపోరాటంలో ఆమెకు టీడీపీ అండగా ఉంటుందన్నారు. వివేకానంద రెడ్డిని క్రూరంగా గొడ్డలితో నరికి చంపిన నరహంతకులకు శిక్ష పడకపోతే రేపు పౌరుల మాన, ప్రాణాలకు కూడా రక్షణ ఉండదన్నారు. సునీతమ్మ న్యాయపోరాటానికి 5 కోట్లమంది పార్టీలకు అతీతంగా అందరూ మద్దతు ఇవ్వాలని, ఆంధ్రులకు రక్షణ

ఉండాలంటే కచ్చితంగా సునీతమ్మ చెప్పినట్లుగా జగన్ రెడ్డిని ఓడించాల్సిన అవసరం వుందన్నారు. వైసీపీ ని ఓడించి రాష్ట్రంలో టీడీపీని అధికారంలోకి తెస్తే అందరికీ న్యాయం జరుగుతుందన్నారు. ఆ విజయానికి తొలి మెట్టు రాయచోటి నే కావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో రవీంద్ర రెడ్డి, రమణా రెడ్డి, బాల మురళి కృష్ణ , సూర్యనారాయణ రెడ్డి, నాగార్జున చౌదరి, బాల కొండ, వీరా రెడ్డి, ఓబుల్ రెడ్డి, నాగ శేషా రెడ్డి, నారాయణ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

# ఉన్నత శిఖరాలను అధిరోహించడం కోసం నిరంతరం కృషించాలి

### - ప్రిన్సిపాల్ ముండ్లపాటి చంద్ర శేఖర్




బ్రహ్మంగారి మఠం, మార్చి 02(తరణం విలేఖరి) : మండలంలోని కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయం నందు నేస్తం సేవా సంస్థ ఆధ్వర్యంలో పదవ తరగతి చదువుతున్న 38 మంది విద్యార్థులకు ఉచిత పదవ తరగతి పరీక్షా మెటీరియల్ పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మండల విద్యాశాఖ అధికారి పుల్లయ్య మాట్లాడుతూ ప్రతి విద్యార్థి క్రమశిక్షణతో, రాబోవు పదవ తరగతి పరీక్షలను కష్టపడి చదివి, మంచి మార్కులు సంపాదించి మంచిపేరు తీసుకుని రావాలని సూచించారు. రాబోవు ఈ కాలము చాలా ముఖ్యమైనది అని, ప్రతి ఒక్క విద్యార్థిని కష్టపడుతూ ఇష్టంగా చదవాలని తెలిపారు. మరో ముఖ్య అతిథి శ్రీ వీరబ్రహ్మేంద్ర జూనియర్ కళాశాల కళాశాల ప్రిన్సిపల్ ముండ్లపాటి చంద్రశేఖర్ మాట్లాడుతూ ప్రతి ఒక్క విద్యార్థి కూడా తాము అనుకున్న లక్ష్యాన్ని చేరాలంటే కష్టపడి చదవాలని లక్ష సాధనకు కృషి చేయాలని ఏ ఒక్కరూ కూడా ఈ పరీక్షా కాలంలో ఒత్తిడికి లోనూ కాకుండా పరీక్షలకు సిద్ధం అవ్వాలని విద్యార్థులకు సూచించారు. ఈ పంపిణీకి దాత అరిగెల సురేంద్ర, భూమిరెడ్డి సురేష్ సహకారంతో 38 మంది విద్యార్థులకు ఉచిత స్టడీ మెటీరియల్ పంపిణీ చేయడం జరిగిందని సంస్థ వారు తెలియజేశారు. దాతలకు పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల యస్ఓ అనూష, అధ్యాపకులు జగన్, నేస్తం సేవా సంస్థ ప్రతినిధులు కొండారెడ్డి, చెన్నకేశవ రెడ్డి, నారాయణ రెడ్డి, విష్ణు వర్ధన్, హార్డ్స్ సొసైటీ యర్రంపల్లి రవి తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ తిరుపతి న్యాయ సాధన సభ విజయవంతం పై హర్షం.

### కాంగ్రెస్ పార్టీ మదనపల్లె నియోజకవర్గ నాయకులు ఎస్.రెడ్డి సాహెబ్.



మదనపల్లె మార్చి 2, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) :శుక్రవారం తిరుపతి ఎస్వీ యూనివర్సిటీ వేదికగా ఎపిసిసి అధ్యక్షురాలు వై.ఎస్.షర్మిలమ్మ నిర్వహించిన న్యాయ సాధన సభ కు ఉహించిన దానికంటే ఎక్కువగా, అన్ని వర్గాల ప్రజలు ఆదరించి విజయవంతం చేయడం జరిగిందని మదనపల్లె నియోజకవర్గ నాయకులు ఎస్.రెడ్డి సాహెబ్ పేర్కొన్నారు. శనివారం స్థానిక మదనపల్లె కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేఖరుల సమావేశంలో రెడ్డి సాహెబ్ మాట్లాడుతూ ప్రత్యేక హెూదా ద్వారానే ఆంధ్రప్రదేశ్ సర్వతోముఖాభివృద్ధి చెందుతుందని, ప్రత్యేక హెూదా ఇచ్చేది కాంగ్రెస్ పార్టీ మాత్రమే అన్నారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ 10 సంవత్సరాల క్రితం మాట ఇచ్చి తప్పిన ఎస్వీ యూనివర్సిటీ వేదిక గా ఈ విషాయాన్ని గుర్తు చేస్తూ వై.ఎస్.షర్మిలమ్మ న్యాయ సాధన సభ నిర్వహించడం జరిగిందని వివరించారు. ఈ సభకు పెద్ద సంఖ్యలో అన్ని వర్గాల ప్రజలు స్వచ్ఛందంగా హాజరై విజయవంతం చేయడం పైన కాంగ్రెస్ పార్టీ కున్న ఆదరణ, షర్మిలమ్మ పై నమ్మకానికి నిదర్శనమన్నారు. కాంగ్రెస్ పార్టీ మాత్రమే ప్రత్యేక హెూదాకు కట్టుబడి పనిచేస్తుందన్నారు. కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి రాగానే మొట్ట మొదటి అంశంగా ఏపీకి ప్రత్యేక హెూదా ఇస్తుందని, కాబోయే ప్రధానమంత్రి రాహుల్ గాంధీ ప్రత్యేక హెూదా పై మొదటి సంతకం చేస్తారని వెల్లడించారు. రాష్ట్రంలో అధికార, ప్రతిపక్ష పార్టీలు కేంద్రంపై ఒత్తిడి తెచ్చి హెూదాను సాధించడంలో విఫలం చెందయన్నారు. మదనపల్లె అభివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీ మాత్రమే చిత్తశుద్ధితో పని చేస్తుందని చెప్పారు. మదనపల్లె నుండి పెద్ద ఎత్తున తరలి వచ్చి ఎపిసిసి అధ్యక్షురాలు వై.ఎస్.షర్మిలమ్మ సభలో పాల్గొని విజయవంతం చేసిన అందరికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ మదనపల్లె రూరల్ మండలం అధ్యక్షులు వై.సురేంద్ర రెడ్డి, మహబూబ్ పీర్, సయ్యద్, సోను, మహమ్మద్ రఫీ లు పాల్గొన్నారు.

# రాజంపేట కాంగ్రెస్ టికెట్ ఇవ్వాలని షర్మిలకు శ్రీనాథ్ వినతి



రాజంపేట. మార్చి .2 (తరణం ప్రతినిధి)రాజంపేట అసెంబ్లీ కాంగ్రెస్ టికెట్ తనకు కేటాయిస్తే విజయం సాధించి వస్తానని పిసిసి అధ్యక్షురాలు వైయస్ షర్మిల కు శనివారం రాజంపేటకు చెందిన పిసిసి కమిటీ సభ్యులు అత్యంజేరి గంగా ధర్ కుమారుడు శ్రీనాథ్ తిరుపతి తాజ్ హెూటల్లో ఆమెను కలిసి వినతి పత్రాన్ని అందజేసినట్లు ఆయన ఒక ప్రకటనలో తెలిపారు.

# ప్రశాంతంగా ఇంటర్ పరీక్షలు

రాజంపేట .మార్చి .2 (తరణం ప్రతినిధి)రాజంపేట లో శనివారం నిర్వహించిన ఇంటర్ సెకండియర్ పరీక్షలు ప్రశాంతంగా కొనసాగాయని డిఇసి ప్రకాష్ తెలిపారు. ఆయన రాజంపేటలోని నలంద, గవర్నమెంట్ జూనియర్ కాలేజ్, షిరిడి సాయి జూనియర్ కాలేజ్, పెనగలూరు పరీక్ష కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నలందా జూనియర్ కాలేజీ పరీక్ష కేంద్రంలో 16 మంది, గవర్నమెంట్ జూనియర్ కాలేజీ పరీక్షా కేంద్రంలో 6 గురు, షిరిడి సాయి జూనియర్ కాలేజ్ లో 16 మంది విద్యార్థులు పరీక్షలకు గైర్హాజరు అయ్యారని వివరించారు. పరీక్షా కేంద్రాల గేటు వద్దకు తల్లిదండ్రులు వచ్చి వారి వారి పిల్లలను డ్రాప్ చేసి హాల్ టికెట్ నెంబర్లను, వారికి కేటాయించిన గదుల వివరాలను బయట అతికించిన నోటీసు బోర్డులో పరిశీలించుకో కూడదా అని, కొంతమంది పోలీసులు విద్యార్థులను తల్లిదండ్రులను ఇబ్బందులు పెడుతున్నారని మీడియా వారు అడిగిన ప్రశ్నకు ఇందులో ఎలాంటి అభ్యంతరాలు లేవని స్పష్టం చేశారు. తల్లిదండ్రులు పరీక్షా కేంద్రాల లోపలకి వెళ్ళకూడదు కానీ 15 నిమిషాలు ముందుగా వారి వారి పిల్లలను పరీక్ష కేంద్రాల గేటు దగ్గర డ్రాప్ చేసి సెండ్ ఆఫ్ చెప్పుకోవచ్చునని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫ్లయింగ్ స్క్వాడ్ వై నరసింహ, డిటి రమణ తదితరులు పాల్గొన్నారు.

03.03_Thur-Tharanam 1-8.qxd 3/2/2024 7:32 PM Page 4



# నిత్య పూజ కోనకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలి

## కడప ఆర్డిఓ మధుసూదన్ రావు



సిద్ధవటం మార్చి2 (పత్తి శ్రీనివాసులు తరణం విలేఖరి) సిద్ధవటం మండలం వంతాటిపల్లి గ్రామపంచాయతీ లంకమల్ల అభయారణ్యంలో వెలిసిన శ్రీ నిత్య పూజ స్వామి కోనలో ఈనెల7,8,9, తేదీలలో జరిగే మహాశివరాత్రి ఉత్సవాలు సందర్భంగా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని కడప కడప ఆర్డీవో మధుసూదన్ రావు సంభందిత అధికారులను ఆదేశించారు సిద్ధవటం తాసిల్దార్ కార్యాలయంలో శనివారం ఆయన అన్ని శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోనకు వచ్చే భక్తులకు భోజన వసతి, తాగునీరు, రవాణా, విద్యుద్దీపాలు బారికేడ్లు,వైద్యం, భక్తులకు స్నానం చేసేందుకు ఏర్పాట్లు తదితర అంశాలపై అధికారులతో చర్చించారు ఆయా శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి ఉత్సవాలను విజయవంతం చేయాలని తెలిపారు భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా చర్యలు తీసుకోవాలన్నారు మండల పరిధిలో ఉన్న గ్రామ సచివాలయ సిబ్బంది ఉత్సవాల్లో విధుల్లో పాల్గొనాలని ప్రతి ఒక్కరు యూనిఫామ్ ధరించాలని ఆయన అన్నారు పంచలింగాల వద్ద ఫారెస్ట్ ఏరియాలో ఆర్టీసీ బస్సులకు పార్కింగ్ కోసం ఆ ప్రాంతం జెసిబి యంత్రంతో చదును చేయాలని అన్నారు రోడ్డు రవాణా సంస్థ ఆర్టీసీ బస్సులు భక్తులకు ఇబ్బంది లేకుండా వచ్చేటట్లు గట్టి చర్యలు తీసుకుంటున్నామని అన్నారు సన్నిధానంలో శివ భక్తులు ప్రతి ఒక్కరు క్యూ లైన్ లో ఉండేటట్లు ప్రతి ఒక్కరికి దర్శనం కలిగే విధంగా సజావుగా ఏర్పాట్లు చేయాలని తోపులాట లేకుండా గట్టి బందోబస్తు ఏర్పాటు చేయాలని అన్నారు వైద్య శిబిరాల్లో మెరుగైన వైద్య సేవలు అందేటట్లు ఏర్పాటు చేయాలని వైద్య సిబ్బందిని ఆదేశించారు నిత్య పూజ కొనకు వెళ్లే రహదారి గుంతలు లేకుండా గ్రావిల్ వేయించాలని ఆదేశించారు ఈ కార్యక్రమంలో కడప డిఎస్పి ఎస్ఎండి షరీఫ్ మండల తాసిల్దార్ మురాద్వావలీ ఒంటిమిట్ట సర్కిల్ ఇన్స్పెక్టర్ పురుషోత్తం రాజు, మండల అభివృద్ధి అధికారి ఉమామహేశ్వరరావు, అటవీ క్షేత్ర అధికారి కళావతి, పంచాయతీరాజ్ ఏఈ సుబ్రహ్మణ్యం విద్యుత్ ఏఈ, జయచంద్ర, సిద్ధవటం మండల ఎస్సై పెద్ద ఓబన్న పంచాయతీ సెక్రెటరీ వరప్రసాదరావు, ఆలయ చైర్మన్ కొండారెడ్డి గ్రామ సర్పంచ్ ప్రతినిధి లక్ష్మి రెడ్డి, ఎండోమెంట్ సిబ్బంది చంద్ర తదితర మండల శాఖ అధికారులు పాల్గొన్నారు

# పర్మినెంట్ లోక్ అదాలత్ తీర్పు సుప్రీంకోర్టు ఇచ్చే తీర్పుతో సమానం

## శాశ్వత లోక్ అదాలత్ చైర్మన్ -స్వర్ణ ప్రసాద్






కడప, మార్చి, 2 :(తరణం ప్రతినిధి )ప్రతి ఒక్కరికి ప్రజా వినియోగిత సేవల చట్టాలపై అవగాహన ఉండాలని పర్మనెంట్ లోక్ అదాలత్ చైర్మన్ స్వర్ణ ప్రసాద్ పేర్కొన్నారు. శనివారం స్థానిక సూపరింటెంట్ ఇంజనీర్, ఆపరేషన్స్, ఏపీ ఎస్ డి సి ఎల్, విద్యుత్ భవన్, రైల్వే స్టేషన్ రోడ్డు కడప నందు "శాశ్వత లోక్ అదాలత్" ఆధ్వర్యంలో పర్మనెంట్ లోక్ అదాలత్ చైర్మన్ స్వర్ణ ప్రసాద్ అధ్యక్షతన ప్రజా వినియోగిత సేవా రంగాల్లో న్యాయ సేవలపై సూపరింటెంట్ ఇంజనీర్, ఆపరేషన్స్, ఏపీ ఎస్ డి సి ఎల్, విద్యుత్ భవన్, సూపరిండెంట్ ఇంజనీర్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, టెక్నికల్ అకౌంట్ ఆఫీసర్, అసిస్టెంట్ ఇంజనీర్స్, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్స్, పర్సనల్ ఆఫీసర్ మరియు స్టాఫ్ తో అవగాహన కార్యక్రమం జరిపారు. ఈ కార్యక్రమానికి పర్మనెంట్ లోక్ అదాలత్ చైర్మన్ స్వర్ణ ప్రసాద్ మాట్లాడుతూ ప్రజా వినియోగిత సేవలపై ఆయా శాఖలకు వచ్చిన కేసులను వెంటనే క్లియర్ చేయాలని, ఆయా శాఖ వారీగా కేసులపై సమీక్షించారు. ప్రతి ఒక్కరికి ప్రజా వినియోగిత సేవల చట్టాలపై అవగాహన ఉండాలని, ఎంతో ప్రయోజనం ఉంటుందన్నారు. పర్మినెంట్ లోక్ అదాలత్ అందించే తీర్పు భారత అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు ఇచ్చే తీర్పుతో సమానమని, పర్మినెంట్ లోక్ అదాలత్ (పిఎల్ఏ) ద్వారా ఫిర్యాదుదారులు ఎలాంటి కోర్టు ఖర్చులు లేకుండా సత్వర న్యాయ పరిష్కారం అందిస్తారన్నారు."పర్మనెంట్ లోక్ అదాలత్" అనే వ్యవస్థ ఇద్దరు వ్యక్తుల (పార్టీస్ ) మధ్య వివాదం (ఏ ఇతర కోర్టులో పెండింగ్ లేని) కలిగివున్న వారందరికి ఎలాంటి కోర్టు ఖర్చులు లేకుండా సత్వర న్యాయ పరిష్కారం అందించే ఉద్దేశ్యంతో ఏర్పాటు చేశామన్నారు. కడప జిల్లా కోర్టు ఆవరణంలో ఉన్న ఈ వ్యవస్థ రాష్ట్ర హైకోర్టు ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ ప్రత్యేక చట్టమునకు లోబడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ప్రభుత్వంచే ఏర్పాటు చేశామన్నారు. ఈ పర్మినెంట్ లోక్ అదాలత్ అందించే తీర్పు భారత అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు ఇచ్చే తీర్పుతో సమానమన్నారు. ఈ తీర్పుకు ఎలాంటి అప్పీలు లేదని, దీని ద్వారా 10 రకాలైన ప్రజా ప్రయోజిత సేవా (పబ్లిక్ యూటీలిటీ సర్వీసెస్ ) రంగాలకు సంబంధించిన సేవలలో ఎలాంటి అవాంతరాలు, లోపాల వలన జరిగే నష్టాలకు సంబంధించి త్వరితగతిన న్యాయ పరిష్కారం పొందవచ్చన్నారు. ప్రజా ప్రాయోజిత సేవల్లో లోపం, పరిహారం కోసం దావా, సొమ్ము వసూలు, పర్మనెంట్ లోక్ అదాలత్ యొక్క నినాదము, ప్రజా ప్రయోజిత సేవలలో లోపాలతో కలుగు నష్టాలపై వచ్చే ఫిర్యాదులకు సంబందిత ప్రజా ప్రాయోజిత శాఖల అధికారులు ఎలా స్పందించాలి ? జాతీయ లోక్ అదాలత్ కు పర్మినెంట్ లోక్ అదాలత్ కు గలా వ్యత్యాసం తదితర అనేక అంశాలపై అవగాహన కల్పించారు. సాధారణ లోక్ ఆధాలత్ లో ఇప్పటికే ఎన్నో కేసులను పరిష్కారం చేశామన్నారు. అయితే లోక్ ఆధాలత్ లో పరిష్కారం కాని మరిన్ని సమస్యలను ఈ పర్మినెంట్ లోక్ ఆధాలత్ లో పరిష్కరించు కోవచ్చన్నారు. మరిన్ని పూర్తి వివరాలకు జిల్లా కోర్టు ఆవరణలోని పర్మనెంట్ లోక్ అదాలత్ కార్యాలయంలో సంప్రదించవచ్చని లేదా సెల్ నెంబర్లు : 8639684279, 9963731698 లకు కాల్ చేసి చట్టముపై సరైన అవగాహన పొందవచ్చని తెలియజేశారు.పర్మినెంట్ లోక్ అదాలత్ ద్వారా పరిష్కారం కాదగిన ప్రజా ప్రయోజిత సేవల వివరాలు1. రవాణా సేవలు: రోడ్డు, రైల్వే నీటి మరియు విమాన సేవలకు సంబంధించి ప్రయాణీకులు తరలింపు, సరుకుల రవాణా సేవలు2. పోస్టల్, టెలిగ్రామ్ మరియు టెలిఫోన్ సేవలు. 3. పవరు, విద్యుత్ (ఎలక్ట్రిసిటీ) మరియు నీటి సరఫరా సేవలు.4. మునిసిపాలిటి, గ్రామ పంచాయతీల సేవలకు సంబంధించి మురుగునీటి కాల్వల నిర్వహణ, ప్రజా సౌకర్యముల ఏర్పాటు లాంటి సేవలు.5. ప్రజా ఆరోగ్యం మరియు వైద్య చికిత్సా కేంద్రములకు సంబంధించి ప్రభుత్వ, ప్రైవేట్ హాస్పిటల్స్ సేవలు. 6. భీమా రంగానికి సంబంధించి జీవిత భీమా మరియు సాధారణ భీమాలు ప్రభుత్వ మరియు ప్రవేట్ రంగాలలో జీవిత భీమా, వాహన భీమా, పంటల భీమా, గృహ భీమా మొదలుగు సేవలు7. బ్యాంకింగ్, ఇతర ఆర్థిక సంస్థల సేవలు.8. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం సేవలు.9. విద్య, విద్యాసంస్థలకు సంబంధించి ప్రభుత్వ మరియు ప్రవేట్ విద్యా సంస్థల సేవలు.10. స్థిరాస్తి వ్యాపారము (రియల్ ఎస్టేట్): ప్లాట్స్, గృహ నిర్మాణ సేవలు.ఈ కార్యక్రమంలో సూపరిండెంట్ ఇంజనీర్ ఎస్. రమణా రెడ్డి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎన్. హరి సేవ్య నాయక్ , సీనియర్ అకౌంట్ ఆఫీసర్ గి. మధు కుమార్, అసిస్టెంట్ ఇంజనీర్స్, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్స్, పర్సనల్ ఆఫీసర్ మరియు స్టాఫ్, పర్మనెంట్ లోక్ అదాలత్ మెంబెర్స్ తదితరులు పాల్గొన్నారు.

# 18 సంవత్సరాల నిండిన విద్యార్థి యువత ఓటు హక్కును వినియోగించు కోవాలి.

## ప్రజాస్వామ్యంలో ఓటే వజ్రాయుధం. అవగాహన సదస్సులో మాజీ ఎమ్మెల్యే,ఎమ్మెల్సీ డాక్టర్ దేశాయ్ తిప్పారెడ్డి. వైఎస్ఆర్సిపి నియోజకవర్గ ఇన్చార్జ్ నిస్సార్ అహమ్మద్.




మదనపల్లె మార్చి 2, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) 18 సంవత్సరాల నిండిన విద్యార్థి యువత ఓటు హక్కును వినియోగించు కోవాలని మాజీ ఎమ్మెల్యే మరియు మాజీ ఎమ్మెల్సీ డాక్టర్ దేశాయ్ తిప్పారెడ్డి అన్నారు. శనివారం స్థానిక ప్రశాంత్ నగర్ లోని శ్రీ శ్రీనివాస డిగ్రీ కళాశాల నందు ఓటరు అవగాహనా కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా మాజీ ఎమ్మెల్సీ డాక్టర్ దేశాయ్ తిప్పారెడ్డి, వైఎస్ఆర్సిపి మదనపల్లి నియోజకవర్గ ఇన్చార్జ్ నిస్సార్ అహమ్మద్, వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు లియాకత్ అలీ, కళాశాల అధినేత కృష్ణ రెడ్డి లు హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి డాక్టర్ దేశాయ్ తిప్పారెడ్డి మాట్లాడుతూ కొత్తగా ఓటు హక్కు నమోదు చేసుకున్న విద్యార్థి యువత తమ అమూల్యమైన ఓటును ప్రజాస్వామ్యంలో సమర్థ వంతమైన ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకోవడానికి వజ్రాయుధంగా సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఓటు ద్వారా నే ప్రజాస్వామ్య గతిని, ప్రగతిని మార్చే ప్రభుత్వం ఎన్నికవుతుందని వెల్లడించారు. కావున ప్రతి ఒక్క విద్యార్థి ఓటుహక్కును నిర్లక్ష్యం, దుర్వినియోగం చేయకుండా మంచి ప్రభుత్వాన్ని, మంచి నాయకత్వాన్ని ఎంచు కోవడానికి వినియోగించాలని సూచించారు. వైఎస్ఆర్సిపి నియోజకవర్గ ఇన్చార్జ్ నిస్సార్ అహమ్మద్ మాట్లాడుతూ యువత చేతిలోనే దేశ భవిత ఆధారపడి ఉంటుందని, అది ఓటు ద్వారానే సాకారం అవుతుందని వెల్లడించారు. త్వరలో జరగనున్న శాసనసభ మరియు పార్లమెంటు ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ తమ అమూల్య మైన ఓటును వేసి వేయించి మంచి ప్రభుత్వాన్ని, నాయకులను గెలిపించాలని కోరారు. సీనియర్ నాయకులు లియాకత్ అలీ మాట్లాడుతూ అన్ని విషయాలపైన సామాజిక మాధ్యమాల ద్వారా అవగాహన పెంచుకుంటున్న విద్యార్థులు, యువత ఎన్నికల ప్రక్రియలో ఓటు విలువను గుర్తించి సద్వినియోగం చేసుకుంటేనే మంచి నాయకత్వం, మేలు చేసే ప్రభుత్వం ఏర్పాటుకు అవకాశం ఉంటుందన్నారు.ఈ కార్యక్రమం లో కళాశాల సిబ్బంది, పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

# హసన్ నివాసం కూల్చివేత దారుణం

## -కూల్చేసిన చోటే ఇంటిని నిర్మాణం చేయించాలి.
## -ఆప్ కి ఆవాజ్ రాష్ట్ర కమిటీ డిమాండ్.
## -ఆప్ కి ఆవాజ్ రాష్ట్ర కార్యదర్శి, షేక్ మక్బూల్ బాషా,



కడప మార్చి 02 (తరణం బ్యూరో) ఉత్తరాఖండ్‌లోని సిల్క్యారా టన్నెల్‌లో చిక్కుకున్న 41 మంది కార్మికులను రక్షించిన ర్యాట్ హోల్ మైనర్ల బృందానికి నాయకత్వం వహించిన వకీల్ హసన్ నివాసాన్ని ఢిల్లీ డెవలప్‌మెంట్ అథారిటీ కూల్చి వేయడాన్ని ఆప్ కి అవాజ్ రాష్ట్ర కమిటీ డిమాండ్ చేస్తుందని ఆప్ కి ఆవాజ్ రాష్ట్ర కార్యదర్శి రాష్ట్ర కార్యదర్శ షేక్ మక్బూల్ భాష ఆగ్రహం వ్యక్తం చేశారు. ర్యాట్ హోల్ మైనర్లతో అసాధ్యాన్ని సుసాధ్యం చేసిన హసన్ మూడు నెలల క్రితం జాతీయ హీరోగా నిలిచాడు అని ఆయన అన్నారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ప్రధాని నరేంద్రమోడీ సహా పలువురు ప్రముఖులు ఆనాడు అభినందనలతో ముంచెత్తారు అని ఆయన అన్నారు.గత నెల 28న వకీల్ హసన్, ఆయన భార్య షబానా ఇంట్లో లేని సమయంలో ఢిల్లీ డెవలప్‌మెంట్ అథారిటీ (డిడిఎ) అధికారులు వారి ఇంటిని కూల్చివేశారు అని ఆయన అన్నారు. వకీల్ కుమార్తెతమ తల్లిదండ్రులు ఇంట్లో లేరని చెప్పినప్పటికీ వినకుండా అసభ్యంగా మాట్లాడటం దారుణమని ఆయన అన్నారు వకీల్ కుమారుని కూతుర్ని పోలీస్ స్టేషన్‌కు తీసుకెళ్లారని, కూల్చివేతను అడ్డుకోవడానికి ప్రయత్నించిన బంధువును కొట్టారని ఆయన అన్నారు. "చట్టబద్ధంగా ఉన్న ఇంటిని డిడిఎ బుల్డోజర్‌తో కూల్చేసింది. వృద్ధుడైన తండ్రి, ముగ్గురు పిల్లలు ఉన్న కుటుంబంతో సహా హసన్ రోడ్డుపై పడ్డారని అన్నారు. ఇంటిని ఎందుకు కూలగొట్టారో కారణం అడిగినా చెప్పలేదు అని అన్నారు. బిజెపి ప్రభుత్వానికి ముస్లింలంతే ఎంత గౌరవం ఉందో అర్ధమవుతుందని ఆయన అన్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు కూల్చేసిన ఇంటిని అదే స్థానంలో నిర్మించి ఇవ్వాలని, వకీల్ సాబ్ ఉండడానికి ఇంటిని నిర్మాణం పూర్తయ్యే వరకు మొత్తం బాధ్యత ఢిల్లీ డెవలప్మెంట్ అథారిటీ అధికారులే భరించాలని ఆప్ కి ఆవాజ్ డిమాండ్ చేస్తున్నది అని అన్నారు.

# మత్స్యకారుల కోసం నా ఇంటి తలుపులు తెరిచే ఉంటాయి

## దక్షిణ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్

## బోట్ల నష్టపరిహార కృషి పట్ల మత్స్యకారుల కృతజ్ఞతలు



(విశాఖపట్నం.మార్చి02, తరణం ప్రతినిధి)వివిధ తుఫాన్ల తాకిడికి మునిగిపోయిన 36 మంది బోట్లకు వైసిపి ప్రభుత్వం ద్వారా న్యాయమైన నష్టపరహారాన్ని అందించే విధంగా కృషిచేస్తున్న దక్షిణ నియోజకవర్గ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ కుమత్స్యకార బోటు ఓనర్లు కృతజ్ఞతలు తెలియజేశారు. ఎమ్మెల్యే కార్యాలయంలో శనివారం అధిక సంఖ్యలో మత్స్యకారులు కలిసి శాలువ కప్పి ఘనంగా ఎమ్మెల్యేను సత్కరించారు.ఈ సందర్భంగా ఏపీ మెకనైజ్డ్ ఫిషింగ్ బోటు ఆపరేటర్స్ అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు పీసీ అప్పారావు మాట్లాడుతూ స్థానిక మత్స్యకారులకు ఏ కష్టం వచ్చినా గుర్తొచ్చేది వాసుపల్లి గణేష్ కుమార్ నని అన్నారు.అలాగే వెంటనే స్పందించి న్యాయం చేస్తున్న తమ ఎమ్మెల్యే వాసుపల్లిను మళ్లీ గెలిపించుకొని జగనన్న రుణం తీర్చుకుంటామని స్పష్టం చేశారు.హుదూద్ తుఫాను నుండి నేటి వరకు వచ్చిన అనేక తుఫాన్లు తాకిడికి దపదపాలుగా 36 మంది బోట్లు నష్టపోయారన్నారు.పాత జీవోల ప్రకారమే బోట్లకు చాలీచాలని నష్టపరిహారం వచ్చాయన్నారు. కానీ వాటిని మత్స్యకారులంతా తిరస్కరించి అనేకమార్లు ఎమ్మెల్యే వాసుపల్లి ద్వారా ప్రభుత్వానికి విన్నవించుకున్నామన్నారు. కానీ నేడు వైసిపి ప్రభుత్వం లోనే మాకు రావలసిన న్యాయపరమైన నష్టపరిహారం ఎమ్మెల్యే వాసుపల్లి ద్వారా జగనన్న న్యాయం చేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ మాట్లాడుతూ ఇక్కడి ఫిషింగ్ డిపార్ట్మెంట్ అధికారి జేడీ ద్వారా మునిగిన బోట్లకు లెక్క కట్టించి మత్స్యకారులకు అందాల్సిన న్యాయపరమైన నష్టపరిహారాన్ని సీఎంఓ ఆఫీస్ కు వివరాలు అందజేశామన్నారు.వై వి సుబ్బారెడ్డి, సెక్రెటరీ ఐఏఎస్ ధనుంజయ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లామన్నారు. పేదల ఆపద్బాంధవుడు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ద్వారా త్వరలో సీఎం రిలీఫ్ ఫండ్ కోటి 37 లక్షలు త్వరలో అందిస్తామని మత్స్యకారులకు హామీ ఇచ్చారు. గత జీవో ప్రకారం 80 లక్షలు మాత్రమే ఉన్న నష్టపరిహారాన్ని 57 లక్షలు కలిపి కోటి 37 లక్షలు మానవతా దృక్పథంతో అందిస్తున్న జగనన్నకు మత్స్యకారులు తరఫున రుణపడి ఉంటామన్నారు. అత్యధిక మెజార్టీతో వైసిపి విజయం సాధిస్తుందని, దానిలో దక్షిణ నియోజకవర్గ మొదటి స్థానంలో ఉంటుందని ఎమ్మెల్యే వాసుపల్లి ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో మత్స్యకారులు పాల్గొని ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ కు ప్రశంసలతో ముంచెత్తారు.మత్స్యకారులు సమస్యలు పరిష్కరించేందుకు నా ఇంటి తలుపులు ఎప్పుడు తెరిచే ఉంటాయని ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ చెబుతూ వారికి అండగా నిలిచారు.

# శివరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహించాలి



శేరిలింగంపల్లి, మార్చి 02 (తరణం ప్రతినిధి):శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్ ని కలిసిన నల్లగండ్ల గ్రామంలోని శ్రీ సోమేశ్వర స్వామి దేవస్థానం నూతన ఉత్సవ కమిటీ సభ్యులు. గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని నల్లగండ్ల గ్రామం శ్రీ సోమేశ్వర స్వామి దేవస్థానం నూతన కమిటీ సభ్యులుగా నియమించబడిన శ్రీపురం విజేందర్ రెడ్డి, శోభా, మరమల్ల భాగ్య రావు, శివ కుమార్, లక్ష్మీ నారాయణ, శివ కుమార్ గౌడ్, రాగం సాయి కుమార్ కి నూతన కమిటీ నియామకపత్రం అందించిన శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వి.జగదీశ్వర్ గౌడ్. ఈ కార్యక్రమంలో నాయకులు శ్రీనివాస్ రెడ్డి, బాలకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# అధిష్టానాన్ని కలిసి చేవెళ్ల పార్లమెంట్ సీటు అడగనున్న..మిద్దెల మల్లారెడ్డి



శేరిలింగంపల్లి, మార్చి 02 (తరణం ప్రతినిధి):చేవెళ్ల పార్లమెంట్ సిట్టింగ్ ఎంపీ గడ్డం రంజిత్ రెడ్డి ఒకవేళ తప్పుకుంటే తాను సిద్ధమే అంటున్న మిద్దెల మల్లారెడ్డి. ప్రతిపక్ష పార్టీలైన బిజెపి కాంగ్రెస్ పార్టీలకు దీటైన సమాధానం ఇస్తూ ప్రతినిత్యం ప్రజలలో ప్రజా సమస్యలపై పోరాటం చేస్తున్న మిద్దెల మల్లారెడ్డి చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గంలో పార్టీని మోసం చేసి వెళ్ళిపోతున్న లీడర్లకు దీటుగా పోరాటం చేస్తానని ఒక ప్రకటనలో తెలియజేసారు. మలిదశ ఉద్యమ కాలం నుండి టీఆర్ఎస్ పార్టీకి విధేయుడై ఉండి పార్టీ అంటేనే ప్రాణం ప్రజలే దేవుళ్ళు కార్యకర్తలే ఊపిరిగా పార్టీలో ముందుకు దూసుకెళ్తున్న మిద్దెల మల్లారెడ్డి తప్పకుండా భారీ మెజారిటీతో చేవెళ్ల ఎంపీగా గెలిచి చూపిస్తానని తెలియ పరుస్తున్నాడు రోజుకు ఒక సిట్టింగ్ ఎంపీ వేరే పార్టీలకు వెళ్ళిపోతున్నారు. తెలంగాణ రాష్ట్రంలో జహీరాబాద్ పార్లమెంటు టికెట్ అయినా, చేవెళ్ల పార్లమెంటు టికెట్ అయినా అధిష్టానం అవకాశం ఇస్తే భారీ మెజారిటీతో గెలిచి చూపిస్తానని, గెలిచిన పార్టీకి కట్టుబడి ఉంటాను పార్టీ విధేయుడా నై ఉంటాను మన పార్టీలో గెలిచి అన్ని అనుభవించి వేరే పార్టీలోకి వెళ్లే ఆలోచనలు లేనటువంటి ఉద్యమకారులకు అవకాశం ఇచ్చి చూడాలని పార్టీ అధిష్టానాన్ని కోరనున్న మిద్దెల మల్లారెడ్డి.

# పీఎం విశ్వకర్మ యోజన పథకానికి గ్రామీణ స్థాయిలో విస్తృత అవగాహన కల్పించాలి

## జిల్లా కలెక్టర్ ఆశీష్ సంగ్వాన్



నిర్మల్ మార్చ్ 2(తరణం బ్యూరో) పీఎం విశ్వకర్మయోజన పథకంపై ప్రజల్లో అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టరేట్లో కలెక్టర్ ఆశిష్ సంగ్వ న్ కమిటీ సమావేశంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, పీఎం విశ్వకర్మ పథకం అర్హులైన లబ్దిదారులకు అందేలా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. లబ్దీదారుల ఎంపిక ప్రక్రియ వేగవంతగా పూర్తి చేయాలని సూచించారు. ప్రతి గ్రామంలో పంచాయతీ సెక్రటరీలు ఈ పథంలో చేతి వృత్తులవారు అధిక సంఖ్యలో దరఖాస్తు చేసుకునే విధంగా ప్రోత్సహించాలని సూచించారు. అర్హులైన 18 రకాల చేతి వృత్తుల వారికి మొదటి విడతలో ఐదు శాతం వడ్డీకే లక్ష రూపాయల ఋణాన్ని అందిస్తున్నట్లు తెలిపారు. ఈ మొత్తాన్ని 18 నెలల్లో చెల్లించిన వారికి రెండో విడతలో రెండు లక్షల ఋణాన్ని ప్రభుత్వం అందిస్తుందని అన్నారు. ఋణాన్ని30 నెలల్లో తిరిగి చెల్లించాలని తెలిపారు. మీసేవ కేంద్రాల్లో, గ్రామ, వార్డు పంచాయితీల్లో ఉచితంగా దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. లబ్దీదారులకు నైపుణ్య శిక్షణ కేంద్రాల్లో వారం రోజుల పాటు శిక్షణ ఇవ్వడం జరుగుతుందని, శిక్షణ కాలంలో రోజుకి 500 రూపాయల చొప్పున వేతనం లభిస్తుందని అన్నారు. అనంతరం గ్రామాలవారీగా ఇప్పటివరకు దరఖాస్తుల నమోదు వివరాలపై అధికారులతో కలెక్టర్ చర్చించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, జిల్లా పరిశ్రమల మేనేజర్ నరసింహ రెడ్డి, ఎల్.డి.ఎం చంద్రశేఖర్, డి.ఆర్.డి.ఓ విజయలక్ష్మి, డీపీవో శ్రీనివాస్, స్టీరింగ్ కమిటీ సభ్యులు రాజు, రాజేశ్వర్ రెడ్డి, ఇతర అధికారులు, తదితరులు, పాల్గొన్నారు.

# సమకాలీన ప్రాంతీయ సమాజ ప్రతిబింబమే డయాస్పోరా సాహిత్యం

## తెలుగు శాఖ అధ్యక్షులు దార్ల వెంకటేశ్వర్ రావు




శేరిలింగంపల్లి, మార్చి 02 (తరణం ప్రతినిధి):కేంద్రీయ విశ్వవిద్యాలయంలో ప్రపంచవ్యాప్తంగా వస్తున్న డయాస్పోరా సాహిత్యం తెలుగు భాషకు అదనపు సొగసునీ, మరొక పార్శ్వాన్నీ అందించిందని హెచ్ సియు తెలుగు శాఖ అధ్యక్షులు ఆచార్య దార్ల వెంకటేశ్వరరావు వ్యాఖ్యానించారు. గత రెండు రోజులుగా తెలుగు, హిందీ, ఇంగ్లీషు భాషల్లో ఆంధ్ర విశ్వవిద్యాలయంలో, తెలుగు మల్లి సహకారంతో ఆచార్య అయ్యగారి సీతారత్నం సమన్వయ కర్తగా జరుగుతున్న అంతర్జాతీయ సదస్సులో విశిష్ట అతిథిగా, విషయనిపుణుడిగా పాల్గొని శనివారం అంతర్జాలం ద్వారా ప్రసంగించారు. ప్రస్తుతం ఒక ప్రాంతం నుండి మరొక ప్రాంతం వెళ్ళకుండా జీవించలేని పరిస్థితులు నెలకొన్నాయనీ, అలాగే ఒక్క భాషతోనే మనలేని పరిస్థితిలో ఉన్నామనీ, ఈ తరుణంలో డయాస్పోరాసాహిత్యం కొత్త విలువల్నీ, కొత్త ఆలోచనల్నీ అందిస్తుందని ఆచార్య దార్ల వెంకటేశ్వరరావు వివరించారు. డయాస్పోరా సాహిత్యాన్ని వలస సాహిత్యమనీ, వలసాంధ్ర సాహిత్యమనీ పిలుస్తున్నారనీ, కానీ వలస వెళ్ళినా ఇష్టపూర్వకంగా వెళ్ళి ఆయా ప్రాంతాలు, ఆయా దేశాల్లో స్థిరపడిన వాళ్ళు ఆ ప్రాంతాల జీవనస్థితిగతులతో మమేకమవుతూ రాస్తున్న సాహిత్యం డయాస్పోరా సాహిత్యం అవుతుందనీ ఆచార్య దార్ల వివరించారు. ఆ దేశాల వారు రాస్తున్నదాన్ని బట్టి ఆ సాహిత్యాన్ని పిలుస్తుంటారనీ, భారతీయ డయాస్పోరా, చైనా, రష్యా, ఆఫ్రికన్ మొదలైన దేశాల పేర్లతో ఆ సాహిత్యాన్ని పిలుస్తుంటారనీ, దీని వల్ల కుల, మత భావనల స్థానంలో మానవీయత ప్రాధాన్యాన్ని వహిస్తుందన్నారు. క్రమేపీ ప్రాంతీయ భేదాలు, జాతి వైషమ్యాలు తొలగిపోయి వసుధైక భావనకు ఈ సాహిత్యం ప్రేరణ నిస్తుందన్నారు. అయినప్పటికీ, సహజంగా తమ ప్రాంతం లేదా తమ దేశానికి చెందిన సంస్కృతినీ, భాషనూ మర్చిపోలేక తొలుత వాటినే గొప్పవాటిగా కీర్తిస్తుంటారనీ, కానీ, బహుళ సాంస్కృతిక వాదాన్ని అవగాహన చేసుకోవడం, ప్రాంతాలను, ప్రజల అవసరాలను అనుసరించి సంస్కృతి, భాషలలో మార్పులు వస్తుంటాయని గుర్తించాలన్నారు. తమ దేశంలో తాము అధికసంఖ్యాకవర్గం నుండి వచ్చి, ఆ దేశంలో తాము అల్పసంఖ్యాకులమైనప్పుడు పీడన, ఘర్షణ తమ జీవితంలో కనిపించడం మొదలవు తుందని, అది డయాస్పోరా సాహిత్యంలో అధికంగా కనిపిస్తుందన్నారు. ఈ సదస్సు తొలి సమావేశానికి కృష్ణ రావిపాటి అధ్యక్షత వహించగా, ప్రపంచ దేశాల నుండి మంగిపూడి రాధిక, తూములూరి శాస్త్రి, డా .ఉష, నారాయణరెడ్డి, గొల్లపూడి విజయ, నందగిరి శ్రీనివాసరావు, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీలో చేరిన బిఆర్ఎస్ నాయకులు కుల సంఘాల నాయకులు





(మెదక్ జిల్లా) మార్చి 02 (తరణం బ్యూరో)మెదక్ జిల్లానార్సింగి మండలంలో బీఆర్ఎస్ ముఖ్య నాయకుల తో పాటు భారీ సంఖ్యలో కార్యకర్తలు, కుల సంఘాల వారు దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ చెరుకు శ్రీనివాస్ రెడ్డి సమక్షం లో కాంగ్రెస్ పార్టీ లో చేరారు. శనివారం నార్సింగి పట్టణ కేంద్రంలోని రెడ్డి సంఘం లో మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ యెన్నం రాజేందర్ ఆధ్వర్యం లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో దాదాపు మూడు వందల మంది కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. కాంగ్రెస్ పార్టీ లో రాజేందర్ రెడ్డి తో పాటు మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ సిద్దు, మాజీ ఎస్ఎంసీ చైర్మన్ ఎండీ బాఖర్ పాషా, పీఏసీఎస్ డైరెక్టర్ గుర్రాల స్వామి, పంచాయితీ వార్డు మాజీ సభ్యురాలు పోచమ్మ, వంజరి సంఘం మాజీ అధ్యక్షుడు ఎం.కెరాజు, శంకర్, సంపత్ రెడ్డి వంటి ముఖ్య నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ లో చేరారు. వారికి చెరుకు శ్రీనివాస్ రెడ్డి పార్టీ కండువా కప్పి పార్టీ లోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ అధికారం చేపట్టిన రెండు నెలల్లో ఇచ్చిన ఆరు హామీలలో 4 హామీలను అమలు పరచాలని, మిగతా 2 హామీలను కూడా త్వరలోనే అమలు పరుస్తామని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ చేసిన అభివృద్ధి తప్ప వేరే అభివృధి కనబడడం లేదని, గత 10 సంవత్సరాలలో బీఆర్ఎస్ మాటలు తప్ప పనులు చేయలేదని అన్నారు. అభివృధి కాంగ్రెస్ తోనే సాధ్యమని అర్థం చేసుకున్న ప్రజలు అధికారం కట్టబెట్టారని, ప్రజల నమ్మకం వమ్ము కానీయమని హామీ ఇచ్చారు. కాంగ్రెస్ అభివృధి పనుల పట్ల ఆకర్శితమై పార్టీ లో చేరామని ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ మాజీ ఉపాధ్యక్షుడు రాజేందర్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఆకుల శ్రీనివాస్ గౌడ్, సేవా దల్ రాష్ట్ర కార్యదర్శి యాదగిరి యాదవ్, మండల యూత్ అధ్యక్షుడు స్వామి బాచి, సోషల్ మీడియా కన్వీనర్ శ్రీధర్ రెడ్డి, ఫిషర్మేన్ అధ్యక్షుడు సుధాకర్, మైనారిటీ నాయకుడు జహీర్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా కలెక్టరేట్లో ఘనంగా దివంగత స్పీకర్ దుద్దిల్ల జన్మదినం



నిర్మల్ మార్చ్ 2(తరణం బ్యూరో) ప్రజా శ్రేయస్సు కోసం నిరంతరం పాటుపడిన గొప్ప వ్యక్తి దుద్దిల్ల శ్రీపాదరావు అని నిర్మల్ జిల్లా అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్ అన్నారు. శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ శాసన సభ స్పీకర్ దివంగత దుద్దిళ్ల శ్రీపాదరావు 87వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, మహనీయుల జయంతి, వర్ధంతి వేడుకలు రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం అభినందనీయమని అన్నారు. శ్రీపాదరావు చేసిన మంచి పనులే ఆయనను జనాల్లో చిరస్థాయిగా గుర్తుండిపోయేలా చేశాయని, నేటి తరానికి ఆయన ఆదర్శమని కొనియాడారు. ఆయన ఆశయాలు, లక్ష్యాల సాధనకు ప్రతి ఒక్కరు పాటుపడాలని సూచించారు. 1935 సంవత్సరమలో మార్చి 2 న కాటారం మండలం ధన్వాడ గ్రామానికి చెందినా మౌళి పటేల్ రాధాకిష్టయ్య, కమలా బాయి దంపతులకు జన్మించాడన్నారు. అమ్మమ్మ నివాసముండే నాగపూర్ లో పుట్టిన ఆయన ప్రాధమిక విద్య ధన్వాడ గ్రామంలో చేసి, ఎస్.ఎస్.సి వరకు మంథనిలో చదివారని తెలిపారు. ఇంటర్, డిగ్రీ హైదరాబాద్ లో చేసిన తరువాత ఆదిలాబాద్ జిల్లాలో పంచాయతి ఇన్స్పెక్టర్ గా ఉద్యోగం చేశారని, న్యాయవాదిగా ప్రజలకు సేవ చేయాలనే తలంపుతో నాగపూర్ లో ఎల్.ఎల్.బి. పూర్తి చేసి చేసారని అన్నారు. ఈ సందర్భంగా ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాతో ఆయనకు ఉన్న అనుబంధాన్ని గుర్తుచేశారు. అనంతర%శీ% రాజకీయ పరంగా ప్రజాప్రతినిధులుగా ఎన్నుకోబడి స్పీకర్ స్థాయికి చేరారని అన్నారుఈ కార్యక్రమంలో డి.ఆర్.ఓ గంగయ్య, డీవైఎస్ఓ నాఫెఖాన్, జిల్లా అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# హోంగార్డు బంధువులకు ఆర్థిక సహాయం సిపిడి జోయెల్ డేవిస్



శేరిలింగంపల్లి, మార్చి 02 (తరణం ప్రతినిధి):సైబరాబాద్ జాయింట్ సీపీడి జోయెల్ డేవిస్ ముప్పయి లక్షల చెక్కును అందజేశారు. ఎడి సిపి రవిచందన్ రెడ్డి, కార్ హెడ్ క్వార్టర్ ఎడిసిపి షమీర్, ఏసీపీ (హోమ్ గార్డ్స్) కృష్ణ, హెచ్డిఎఫ్సీఈ బ్యాంక్ ప్రతినిధులు సత్యనారాయణ కందికొండ సమక్షంలో – డిప్యూటీ వైస్ ప్రెసిడెంట్, శర్మిష్ట డిఎల్ఎఫ్ బ్రాంచ్ గచ్చిబౌలి శాఖ మేనేజర్, శ్రేయా సోని ఆర్ ఎమ్ రాజేష్ టంగుడు – సీనియర్ మేనేజర్. నవంబర్ 07, 2023 న సుమారు రాత్రి 10.40 గంటలకు మేడ్చల్ ట్రాఫిక్ పీఎస్ పరిధిలోని బి. మారుతి మేడ్చల్ ట్రాఫిక్ పీఎస్ పరిధిలోని రావోల్కోల్ కమాన్ వద్ద విధులు నిర్వహిస్తుండగా ప్రమాదానికి గురై ఆస్పత్రికి తరలిస్తుండగా మృతి చెందాడు. బాధితుడు నిరుపేద కుటుంబానికి చెందిన వ్యక్తి, భార్య, ఇద్దరు పిల్లలు, తల్లిదండ్రులు

ఉన్నారు.అతను హెచ్డిఎఫ్సి జీతం ఖాతాను నిర్వహిస్తున్నందున సైబరాబాద్ పోలీసులు హెచ్డిఎఫ్సి బ్యాంక్ అధికారులను ఒప్పించారు. అధికారులు పిఎడిసి(పర్సనల్ యాక్సిడెంట్ డెత్ కవరేజ్) భీమా కోసం ముప్పయి లక్షలు సైబరాబాద్ జాయింట్ సిపి ట్రాఫిక్ డి.జోయెల్ డేవిస్, కుటుంబ సభ్యులకు చెక్కును అందజేసారు. బాధిత కుటుంబానికి తక్కువ సమయంలో భారీ మొత్తాన్ని మంజూరు చేసినందుకు హెచ్డిఎఫ్ వి బ్యాంక్కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. హెచ్డిఎఫ్సి డిప్యూటీ వైస్ ప్రెసిడెంట్ సత్యనారాయణ కందికొండ, దివంగత హోంగార్డు భార్య భాగ్య లక్ష్మికి హెచ్డిఎఫ్సి జీతం ప్యాకేజీ ప్రమాద మరణ బీమా కవరేజీలో భాగంగా ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో హోంగార్డు కార్యాలయం ఆర్ ఎస్ ఐ కిషన్ నాయక్, ఏఆర్ హెచ్ సి ఖాజావలి, తదితరులు పాల్గొన్నారు.

# మహాశివరాత్రి గంగా స్థానాలకు నీటిని విడ్పించాలి హిందూ ఉత్సవ సమితి అధ్యక్షులు యం,సురేష్



ఖానాపూర్ మార్చ్ 2(తరణం బ్యూరో) హైందవ సంప్రదాయంలో అత్యంత పవిత్రమైన పండగల్లో మహా శివరాత్రి ఒకటి ఈ ఉత్సవానికి వసతులు ఏర్పాటు తోపాటు గోదారి నదిలో నీటిని విడుదల చేయాలని నిర్మల్ జిల్లా ఖానాపూర్ హిందూ ఉత్సవ సమితి అధ్యక్షులు మంత్రి రాజం సురేష్ అన్నారు ఈ పండగ రోజు గోదావరి నదిలో వేలాది మంది ప్రజలు పుణ్య స్నానాలు ఆచరించడం పరిపాటు కాగా గోదారి నదిలో చెత్తాచెదారం కూర్కపోయి అపరిశుభ్రత చోటుచేసుకుందని అన్నారు శనివారం ఉదయం గోదావరి నది ప్రాంతంలోజరిగిన ఒక సమావేశములో స్థానిక హిందూ ఉత్సవ సమితి అధ్యక్షులు మంత్రరాజం సురేష్ మాట్లాడుతూ వచ్చే 8న జరుగబోయే మహాశివరాత్రి పర్వదిన్నాన్ని పురస్కరించుకొని గోదావరి నది వద్ద భక్తులు విశేషంగా అధిక సంఖ్యలో పవిత్ర స్నానాలు చేస్తారు గోదారి నది లో నిటి మట్టము పూర్తిగా లేక మడుగులుగా ఏర్పదిందని స్థానిక ఎమ్మెల్యే బోజ్జు పటేల్ అధికారులతో మాట్లాడి శ్రీరామ్ సాగర్ జలాలను ముందు రోజు విడిపించి భక్తులకు స్నానాలు సౌకర్యం కలిగే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు.నూతనంగా పదవి బాధ్యతలు చేపట్టిన మున్సిపల్ చైర్మెన్ చిన్నం సత్యం చెత్త తొలగింపు చేసి మురికి నీళ్ళు లికేజిలను మరమ్మతు చేసే విధంగా మున్సిపల్ అధికారులకు ఆదేశించాలని కోరారు తాత్కాలిక షెడ్లు ఏర్పాటు చేసి స్నానాలు ఆచరించిన భక్తులకు బట్టలు మార్చుకునే విధంగా సౌకర్యాలు కల్పించాలని మున్సిపల్ శాఖను కోరారుఈ కార్యక్రమములో హిందూ ఉత్సవసమితి వ్యవస్థాపక అధ్యక్షులు అల్లాడి వెంకటేశ్వర్లు ,ప్రధానకార్యదర్శి శెట్టి శ్యాంమోహన్ రావు , ఉపాధ్యక్షులు బి సి రమేష్ ,చింతామణి శ్రీనివాస కృష్ణ స్వామి తో పాటు తదితరులు పాల్గొన్నారు

# చర్యలకు రంగారెడ్డి కలెక్టర్ శశాంక్ హామీ..జనం కోసం అధ్యక్షుడు కసిరెడ్డి భాస్కరరెడ్డి

శేరిలింగంపల్లి, మార్చి 02 (తరణం ప్రతినిధి):శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని మియాపూర్ సర్వే నెంబర్ 100, 101 ప్రభుత్వ భూములు 2003 నుండి సుప్రీంకోర్టు నుండి స్టేటస్కో మెయింటైన్ చేయాలనే ఆదేశాలు ఉన్న భూమి. లోకాయుక్తలో పై భూముల అన్యాక్రాంతంపై 4666/2013/బి1 విచారణ, బై నెంబర్లపై 09/03/2023 నాడు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చి సంబంధిత అధికారులపై తీవ్ర వ్యాఖ్యలు చేసిందని రంగారెడ్డి జిల్లా కలెక్టర్ శశాంక్ కి వ్రాతపూర్వక ఆధారాలతో కూడిన ఫిర్యాదులను జనం కోసం అధ్యక్షుడు కసిరెడ్డి భాస్కర్ రెడ్డి ఇవ్వడంతో కలెక్టర్ సానుకూలంగా స్పందించారు. ఈ సందర్భంగా కసిరెడ్డి భాస్కరరెడ్డి మాటాడుటు..66/ఏ పేరుతో, 7 బై నెంబర్లపై కబ్జాలు, జీహెచ్ఎంసీ అవినీతి అనుమతులు, ప్రస్తుతం జరుగుతున్న నిర్మాణాలను ఆధారాలతో కూడిన ఫిర్యాదుకు స్పందించారని అన్నారు. హెచ్ఎండీఏ ఆధీనంలో ఉన్న ఈ 100,101 భూముల కబ్జాలను అరికట్టి సంరక్షించాలని హెచ్ఎండీఏ కమీషనర్ దానకిషోర్ కు, అధికారిణి అమ్రపాలికి, రాజేంద్ర నగర్ ఆర్డీవో, శేరిలింగంపల్లి వెస్ట్ జోన్, జోనల్ కమీషనర్ కార్యాలయంలో, శేరిలింగంపల్లి తహసీల్దార్ కు ఫిర్యాదు చేయడం జరిగింది. చర్యలు తీసుకోనిపక్షంలో సుప్రీంకోర్టు, లోకాయుక్త దృష్టికి తీసుకెళ్తామని అధికారులను జనంకోసం హెచ్చరించింది.బై నెంబర్ల రిజిస్ట్రేషన్ లను చేస్తున్న దొంగలకు బేడీలు వేయండి. ముప్పయి సంవత్సరాల కింద అయిన దీప్తిశ్రీ నగర్ లేఅవుట్ కు నేటికీ బైనెంబర్లతో రిజిస్ట్రేషన్ చేస్తున్న దొంగలను, దీప్తిశ్రీ నగర్ సొసైటీ పేరుతో బయటి వ్యక్తులు రిజిస్ట్రేషన్ చేస్తున్నారని, వారిని పట్టుకొని, బేడీలు



వేసి కటకటాల్లోకి నెట్టినప్పుడే ఈ బైనెంబర్ల బాగోతం ఆగుతుందని, అధికారులు ఆ దిశలో దర్యాప్తు చేయాలని జనం కోసం అధ్యక్షుడు కసిరెడ్డి భాస్కరరెడ్డి డిమాండ్ చేశారు. బై నెంబర్లకు అనుమతులిచ్చిన అధికారులను సస్పెండ్ చేయాలి. బైనెంబర్లపై అవినీతికి పాల్పడి అనుమతులు ఇచ్చిన అధికారులను సస్పెండ్ చేయాలని జనం కోసం అధ్యక్షుడు కసిరెడ్డి భాస్కరరెడ్డి డిమాండ్ చేశారు.

# ఘనంగా ముత్యాల పోచమ్మ వార్షికోత్సవం ఆకట్టుకున్న బోనాలు

ఖానాపూర్ మార్చ్ 2(తరణం బ్యూరో) ఖానాపూర్ పట్టణంలో శనివారం జరిగిన శ్రీ శ్రీ శ్రీముత్యాల పోచమ్మ 18వ వార్షికోత్సవం ఘనంగా జరిగింది ఈ కార్యక్రమంలో భాగంగా సదరు అమ్మవారికి సమర్పించిన బోనాలు ఆకట్టుకుంది ఏకాహ్నిక వార్షికోత్సవంలో భాగంగా ఆలయ పునర్ నిర్మాణదాత కల్వకుంట్ల రత్నకుమారి నారాయణ ఆలయ అధ్యక్షులు నాగేంద్రరావు చింతపండు రవీందర్ చింతపండు నికిత వేణుగోపాల్ తో పాటు పలువురు దంపతులు చండీ హెూమ కార్యక్రమంలో పాల్గొన్నారు మహా చండీ ఉపాసకులు బ్రహ్మశ్రీ పాలెం మనోహర్ శర్మ హైదరాబాద్ శిష్య బృందం రుద్ర సహిత చండీయాగం మూలమంత్రం ఆవనం అష్ట బలులు యాగపూర్ణాహుతి అమ్మవారి విశ్వరూప ప్రదర్శన దర్శనం మంత్రపుష్పం పండిత సత్కారం ఘనంగా జరిగింది వేలాదిమంది భక్తులు పాల్గొని అమ్మవారి అలంకార దర్శనాన్ని తిలకించి ముగ్ధులయ్యారు ఈ కార్యక్రమానికి సిజేఆర్ ఫౌండేషన్ కీర్తి శేశులు గంగా రాజం సంతానం మహా అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ కమిటీ గౌరవ అధ్యక్షులు అంకం రాజేందర్ గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు బిసి రాజన్న శాంతినగర్ యువజన సంఘం అధ్యక్షులు కటిక శ్రీనివాస్ గంగా నరసయ్య అంకం నాగరాజు కోమటిపల్లి వేణుగోపాల్ చింత పండు కుటుంబ సభ్యులు సౌకర్యాలను సమీక్షించారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీ రాథోడ్ రమేష్ ప్రత్యేక పూజలు నిర్వహించారు స్థానిక మున్సిపల్ చైర్మన్ చిన్నం సత్యం వైస్ చైర్మన్ కావాలి సంతోష్ తో పాటు పలువురు స్థానిక నాయకులు అమ్మవారిని దర్శించుకున్నారు మహాదర్శన అనంతరం ఆలయ అర్చకులు నిమ్మగడ్డ శరత్చంద్ర శర్మ



నిమ్మగడ్డ రవీందర్ శర్మ ప్రవీణ్ తదితరులు తీర్థప్రసాదాల వితరణ చేశారు భక్తులు బోనాలు అప్పగించి అమ్మవారి కృప కుటుంబాలపై ఉండాలని కోరుకున్నారు

# వాక్ ఇన్ డ్రైవ్ కార్యక్రమానికి అనూహ్య స్పందన.

### నిరుద్యోగ యువత కు ఉపాధి అవకాశాలను కల్పించడమే తమ ఉద్దేశ్యం. ప్లేస్మెంట్ కో-ఆర్డినేటర్ నాగుర్ వల్లి.

మదనపల్లె మార్చి 2, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) :నిరుద్యోగ యువత కు ఉపాధి అవకాశాలను కల్పించడమే లక్ష్యం గా నిర్వహించిన వాక్ ఇన్ డ్రైవ్ కార్యక్రమానికి అనూహ్య స్పందన లభించిందని ప్లేస్మెంట్ కో-ఆర్డినేటర్ నాగుర్ వల్లి స్పష్టం చేశారు. శనివారం స్థానిక ఆర్టీసీ బస్టాండ్ సమీపంలోని శ్రీ జ్ఞానాంబికా డిగ్రీ కళాశాల నందు డిగ్రీ విద్యార్థత గా వాక్ ఇన్ డ్రైవ్ ఎంపికలు జరిగాయి. 2020 నుండి 2024 సంవత్సరం వరకు ఏదైనా డిగ్రీ 55 శాతం మార్కుల తో ఉత్తీర్ణత సాధించిన యువత కు ఉద్యోగ అవకాశాన్ని కల్పించే విధంగా ఏర్పాటు చేసిన కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవడానికి నిరుద్యోగులు పెద్ద ఎత్తున ముందుకు రావడం జరిగింది. ఎగిస్ స్టార్టక్ ప్రైవేట్ లిమిటెడ్.బెంగళూరు వారి ఆధ్వర్యంలో రిక్రూటింగ్ చేశారు. ఈ సందర్భంగా ప్రోగ్రాం డైరెక్టర్ ఆషిక్ తో కలసి నాగూర్ వలి మాట్లాడుతూ వాక్ ఇన్ డ్రైవ్, ఇంటర్వ్యూ కార్యక్రమానికి ముఖ్య అతిథి గా మాజీ శాసన సభ్యులు షాజహాన్ బాషా హాజరై ప్రారంభించడం జరిగిందని, అలాగే కళాశాల యాజమాన్యం సహకారం తో నే విజయ



వంతం కావడం జరిగిందని పేర్కొన్నారు. భవిష్యత్తు లోను ఇలాంటి కార్యక్రమాలు మరిన్ని నిర్వహిస్తామని చెప్పారు. ఇంటర్వ్యూకు హాజరైన నిరుద్యోగులందరు ఉద్యోగ అవకాశాలు అంది పుచ్చుకోవాలని సూచించారు.

# శ్రీ బిజివేముల వీరారెడ్డి డిగ్రీకళాశాలలో స్టూడెంట్ మేనిఫెస్టో పోస్టర్లు విడుదల

### -ఎ బి వి పి.

కడప, చిన్న చౌక్, మార్చి-02-( తరణం విలేఖరి)-ఆంధ్రప్రదేశ్ విద్యారంగ పునర్జీవంకోసం అఖిలభారతీయ విద్యార్థి పరిషత్ (ఎ బి వి పి) ఆధ్వర్యంలో మార్చి 5వ తేదీన తిరుపతిలో విడుదల చేయబోయే "స్టూడెంట్ మేనిఫెస్టో" కి సంబంధించిన గోడపత్రికలను ఈరోజు బద్వేలులోని శ్రీ బిజివేముల వీరారెడ్డి డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ వెంకటసుబ్బారెడ్డి మరియు విద్యార్థులతో విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎ బి వి పి కడపజిల్లా కన్వీనర్ అభిలాష్ మాట్లాడుతూ విద్యారంగాన్ని కార్పొరేట్ శక్తులనుంచి విముక్తి చేస్తాననిచెప్పి, అధికారం అనుభవించన రాష్ట్రప్రభుత్వం కార్పొరేట్ శక్తుల ఊబిలోకి నెట్టిందని, ఒక్క ప్రభుత్వంకూడా విద్యారంగాన్ని పటిష్ఠంచేయకుండా నిర్వీర్యం చేయడం జరిగిందన్నారు.రాష్ట్రంలో విద్యారంగానికి 30శాతం బడ్జెట్ కేటాయించాల్సిఉండగా ఈరోజు రాష్ట్రబడ్జెట్లో 5శాతం కేటాయిస్తూ విద్యారంగాన్ని గాలికొదిలేసిన ప్రభుత్వాలకి ఎ బి వి పి స్టూడెంట్ మేనిపెస్టోతో సమాధానం ఇస్తుందన్నారు. రాష్ట్రంలో విద్యారంగాన్ని ప్రతిష్టపరిచే విధంగా ఎబివిపి మేనిఫెస్టో ఉంటుందన్నారు. వచ్చేఎన్నికలలో ఈ మేనిపెస్టో



పార్టీల మేనిపెస్టో అయ్యే విధంగా ఉంటుందన్నారు. సాంఘిక సంక్షేమ హాస్టల్స్ లో పరిస్థితులనుచూస్తే పౌష్టికఆహారంలేక విద్యార్థులు అనారోగ్యం పాలవుతున్నారని తెలిపారు. ఈ మేనిపెస్టోలో పాఠశాలల, జూనియర్ కళాశాలల, యూనివర్సిటీల హాస్టల్ సమస్యలను క్రోడీకరిస్తూ స్టూడెంట్ మేనిపెస్టో ఉంటుంది అని అన్నారు. మేనిపెస్టోసభకి విద్యార్థులందరు కదలిరావాలని ఎ బి వి పి పిలుపునిస్తోందని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గసభ్యులు ప్రసాద్, నగరకార్యదర్శి గణేష్, తరుణ్,విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# అధికారులు దారి చూపండి

### - గ్రామస్తుల ఆవేదన

బ్రహ్మంగారి మఠం, మార్చి 02(తరణం విలేఖరి) : మండలంలోని పాపిరెడ్డి పల్లె గ్రామంలో తమ వీధికి వెళ్లడానికి ఉన్న దారిని ఒక వర్గానికి చెందిన గ్రామస్తులు ట్రాక్టర్ తో దున్ని ఆ దారి వెంట ఎవరు వెళ్లకుండా కంప వేశారని మా ఇళ్లకు ఎలా వెళ్లాలి అని పాపిరెడ్డి పల్లెలో ఒక వీధికి చెందిన గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు సమస్యను పట్టించుకోని మాకు దారి ఏర్పాటు



చేయాలని ఉన్నతాధికారులను కోరారు. గతంలో పంచాయతీ గ్రాంట్ లో మట్టి రోడ్డు వేశారని కొందరు గ్రామస్తులు దౌర్జన్యంగా కంచె వేయడం ఎంతవరకు న్యాయమని కోరారు. అనంతరం స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశామన్నారు.

# ఐదు సంవత్సరాల లోపు పిల్లల అందరికి పోలియో చుక్కలు వేయాలి

### .ఎమ్మెల్యే అరికేపూడి గాంధీ



శేరిలింగంపల్లి, మార్చి 02 (తరణం ప్రతినిధి):శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రజలకు తెలియచేయునది ఏమనగా 2024, మార్చి 03, ఆదివారం జరగబోయే పల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగా 0-5 సంవత్సరాలలోపు పిల్లలకు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించగలరని శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రజలకు తెలియచేసిన ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ ఒక ప్రకటనలో తెలియచేసారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ..నిండు జీవితానికి రెండు చుక్కలు, పోలియో చుక్కలు చిన్నారుల ఆరోగ్యకర బావిష్యత్తుకిచ్చే భరోసా అని, తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించి చిన్నారుల జీవితాలలో వెలుగును నింపడి అని ఎమ్మెల్యే గాంధీ తెలియచేసారు. అదేవిధంగా 2024 మార్చి 03, ఆదివారం దేశ వ్యాప్తంగా పోలియో చుక్కల కార్యక్రమంలో భాగంగాఐదుసంవత్సరాల పిల్లలకు పోలియోచుక్కలు వేయించి పోలియో రహిత దేశం, రాష్ట్రం, నియోజకవర్గ స్థాపనకు కృషి చేద్దాం అని ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ పిలుపునిచ్చారు.పోలియో రహిత రాష్ట్రంగా, దేశంగా చూడాలని పోలియోవ్యాధి నివారణ కార్యక్రమంలో భాగంగా ప్రజలలో చైతన్యం తీసుకురావడానికిప్రభుత్వం కృషి చేస్తుందని ప్రభుత్వ పాఠశాలలో, కాలనీలలోని కమ్యూనిటీ హాల్ లలో, ముఖ్య కూడళ్లలో, బస్సు స్టాప్స్ వద్ద, రైల్వే స్టేషన్స్ వద్ద,మొబైల్ టీమ్స్ ద్వారా పోలియో చుక్కల పంపిణికార్యక్రమం ఏర్పాట్లుచేయడం జరిగినదని, ప్రజలు అందరు చక్కగా సహకరించి పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎమ్మెల్యే గాంధీ ప్రజలకు తెలియజేసారు.

# చిరంజీవి కావటి సహస్ర యాదవ్ పుట్టినరోజు వేడుకల్లో పాల్గొన్న..బేరి రామచందర్ యాదవ్




శేరిలింగంపల్లి, మార్చి 02 (తరణం ప్రతినిధి):శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని లింగంపల్లి డివిజన్ రైల్వే స్టేషన్ ఆరవ ప్లాట్ ఫారం దగ్గర మాస్టర్ మైండ్ స్కూల్ ఎదురుగా కావటి వైష్ణవి యాదవ్, వినయ్ కుమార్ యాదవ్ దంపతుల కుమార్తె చిరంజీవి కావటి సహస్ర యాదవ్ మొదటి పుట్టినరోజు వేడుకలు జరిగాయి. ఈ పుట్టినరోజు వేడుకల్లో పాల్గొన్న బీసీ ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బేరి రామచందర్ యాదవ్. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..చిరంజీవి కావటి సహస్ర యాదవ్ ను కలకాలం నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలతో జీవించాలని, అనుకున్న ఆశయాలను సాధించు కోవాలని ఎంతో ఎత్తుకు చేరుకోవాలని ఆశీర్వదించారు. జన్మదిన సందర్భంగా బంధు మిత్రులను, శ్రేయోభిలాషులను ఆహ్వానించిన వారు కావటీ లక్ష్మీబాయి చంద్రశేఖర్ యాదవ్. ఈ కార్యక్రమంలో కావటి వారి కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, శ్రేయోభిలాషులు పాల్గొని చిరంజీవి కావటి సహస్ర యాదవ్ ను ఆశీర్వదించారు.

# "పల్స్ పోలియో" పోస్టర్

### విడుదల చేసిన అడిషనల్ కలెక్టర్ (రెవిన్యూ) కిషోర్ కుమార్



నిర్మల్ మార్చ్ 2(తరణం బ్యూరో)నిర్మల్ జిల్లా సమీకృత అధికారుల కార్యాలయ సముదాయంలో శనివారం అడిషనల్ కలెక్టర్ కిషోర్ కుమార్, జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ధనరాజ్ తో కలిసి పల్స్ పోలియో పోస్టర్ విడుదల చేసారుఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో 92,562 మంది 0-5 సంవత్సరం వయసుగల పిల్లలు ఉన్నారని వారందరికీ కూడా పోలియో చుక్కలు అదే విధంగా అన్ని శాఖల వారు సమన్వయంతో పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వ్యాధి నిరోధక టీకాల అధికారి డాక్టర్ నయనా రెడ్డి డిప్యూటీ జిల్లా విస్తరణ,మీడియా అధికారి బారె రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# స్వర్ణాంధ్ర మదర్ ల్యాండ్ విజేతలకు ఉపాధ్యాయ బృందం అభినందనలు




రాజంపేట. మార్చి. 2 (తరణం ప్రతినిధి)రాజంపేట మండలం కొత్త బోయినపల్లి ఎస్ జె ఎం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో శనివారం అభినందన కార్యక్రమం జరిగింది.శనివారం జరిగిన కార్యక్రమంలో ఇన్చార్జి హెడ్మాస్టర్ శారద అధ్వర్యంలో ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు. ఈ సందర్భంగా నందలూరు స్వర్ణాంధ్ర మదర్ ల్యాండ్ విక్టరీ యూత్ అసోసియేషన్ వారు 25వ వార్షికోత్సవం సందర్భంగా నియోజకవర్గ స్థాయిలో నిర్వహించిన డ్రాయింగ్, సైన్స్ ఫెయిర్ పోటీలలో ఎస్ జె ఎస్ ఎం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని విద్యార్థులు డ్రాయింగులో ప్రథమ స్థానం, సైన్స్ ఫెయిర్ లో వివిధ విభాగాల్లో ప్రథమ,ద్వితీయ స్థానాలు పొందిన సందర్భంగా విజేతలను అభినందించారు. ప్రధానోఉపాధ్యాయులు భారతి మాట్లాడుతూ విద్యార్థిని,విద్యార్థులు చక్కటి విద్య బోధనతో పాటు క్రీడలు సాంస్కృతిక విజ్ఞాన దాయక కార్యక్రమాల్లో పాల్గొని మేధస్సును, శారీరకద్రత్వాన్ని పెంపొందించు కోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు టి.యం.డి. షఫీ, యస్. శారదా,డి. శ్రీలత,పి.శివయ్య, పి.జనార్దన్, దండుసుబ్బారెడ్డి,కె.వి.రమణనాయుడు, యస్.వి. రామ రాజు, యన్. అమరావతి, ఏ. శివ ప్రసాద్, యస్. ప్రభాకర్ రావు, మజ్జారి చెన్న కేశవులు, పి.యల్. యన్.వి. ప్రసాద్ రావు, పి.డి.యం. ఈశ్వర్ నాయక్, పి.విజయ బాస్కర్, యం.రెడ్డి బాబు, బి. శేషగిరి, దార్ల శ్రీనివాసులు ఆచారి తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పథకాల ప్రగతి సాధనలో వందశాతం లక్ష్యాలను పూర్తి చేయాలి

## జిల్లా కలెక్టర్ అభిషిక్త్ కిషోర్



అన్నమయ్య మార్చి 2 (తరణం బ్యూరో)ప్రభుత్వ పథకాల ప్రగతి సాధనలో వందశాతం లక్ష్యాలను పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అభిషిక్త్ కిషోర్ సంబంధిత అధికారులను ఆదేశించారు.శనివారం విజయవాడ సిఎస్ క్యాంపు కార్యాలయం నుండి రెవెన్యూ, రీసర్వే మూడవ దశ, ఇనామ్, అసైన్డ్ భూములు, నవరత్నాలు పేదలందరికీ ఇండ్లు రిజిస్ట్రేషన్స్, గ్రామీణ అభివృద్ధి- ప్రాధాన్యత భవనాలు, ఎన్ఆర్ఈజిఎస్ - కరువు మండలాల్లో ఉపాధి పనుల కల్పన, తాగునీరు, పరిశ్రమల శాఖ - ఎంఎస్ఎంఈ క్లస్టర్ లకు భూమి కేటాయింపు, వైద్య ఆరోగ్యం మరియు కుటుంబ సంక్షేమం, జగనన్న ఆరోగ్య సురక్ష, ఆరోగ్యశ్రీ కార్డుల పంపిణీ, పల్స్ పోలియో ఇమ్యునైజేషన్ కార్యక్రమం తదితర అంశాలపై... అన్ని జిల్లాల కలెక్టర్లతో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డా.కె.ఎస్. జవహర్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించి దిశా నిర్దేశం చేశారు.ఈ సమావేశానికి రాయచోటి కలెక్టరేట్ మినీ వీడియో కాన్ఫరెన్స్ హాలు నుంచి జిల్లా కలెక్టర్ అభిషిక్త్ కిషోర్, డిఆర్వో సత్యనారాయణ రావు పాల్గొన్నారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం అధికారులతో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... ఆయా ప్రాధాన్యత అంశాలలో సెక్టార్ వారీగా అభివృద్ధి పనులలో పురోగతి సాధించాలన్నారు. ప్రభుత్వ నిర్దేశిత లక్ష్యం మేరకు జిల్లాలో అన్ని రకాల అభివృద్ధి కార్యక్రమాలను, సంక్షేమ పథకాలను సమర్థవంతంగా అమలు చేయాలన్నారు. ప్రభుత్వ పథకాలను ప్రజలకు అందించడంలో క్షేత్రస్థాయి అధికారులు, సిబ్బంది సమన్వయంతో కృషి చేసి రోజువారి లక్ష్యాలను చేరుకోవాలన్నారు. నవరత్నాలు పేదలందరికీ ఇండ్లు రిజిస్ట్రేషన్ లను త్వరగా పూర్తి చేయాలన్నారు.3న పల్స్ పోలియో విజయవంతం చేయండి:ఈనెల 3న జిల్లా వ్యాప్తంగా చేపట్టే పల్స్ పోలియో కార్యక్రమంలో నూరు శాతం పిల్లలకు పోలియో చుక్కలు వేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వైద్య ఆరోగ్యశాఖ అధికారులను ఆదేశించారు. జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాలను పటిష్టంగా నిర్వహించాలని, కంటి వెలుగు పథకం కింద ప్రభుత్వం నుంచి కంటి అద్దాలు అందగానే లబ్ధిదారులకు వెంటనే పంపిణీ చేయాలని సూచించారు. ఆరోగ్యశ్రీ కార్డులకు ఈకేవైసీని పూర్తి చేసి లబ్ధిదారులందరికీ త్వరితగతిన ఆరోగ్యశ్రీ కార్డులు పంపిణీ చేయాలన్నారు. ఉపాధి పనులను విరివిగా కల్పించాలిజిల్లాలో క్షేత్రస్థాయిలో పరిస్థితులకు అనుగుణంగా మండలాలలో ఉపాధి పనులు కల్పించాలన్నారు. ముఖ్యంగా కరువు ప్రాంతాలలో సెల్ఫ్ ఆఫ్ వర్క్స్ రూపొందించుకొని మెట్ట ప్రాంతాలలో ఫాం పాండ్స్, పెద్ద చిన్న పర్కులేషన్ ట్యాంకుల నిర్మాణం, మినీ అమృత సరోవర్లు నిర్మించడానికి కృషి చేయాలన్నారు. రాబోయే వేసవి కాలంలో నీటి ఎద్దడి రాకుండా ఇప్పటినుంచి తగిన ప్రణాళికలు రూపొందించుకొని, నీటి ఎద్దడి నివారణకు తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. పరిశ్రమల శాఖ ద్వారా ఎంఎస్ఎంఈలకు ఉద్యం రిజిస్ట్రేషన్ లను త్వరగా పూర్తి చేయాలన్నారు. వ్యవసాయ రంగానికి సంబంధించి మార్గదర్శకాలను అనుసరించి రబీలో కరువు మండలాల జాబితాను రూపొందించాలన్నారు. బెంగాల్ గ్రామ్, గ్రీన్ గ్రామ్ ప్రొక్యూర్ మెంట్ మరియు ఎరువుల పంపిణీ సక్రమంగా నిర్వహించాలని వ్యవసాయ అధికారులను ఆదేశించారు. జిల్లాలో ప్రాధాన్యత భవనాల లక్ష్యాలను పూర్తి చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో సంబంధిత శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నేడే పల్స్ పోలియో,విజయవంతం చేద్దాం. డి.ఐ. ఓ.డాక్టర్ ఉషశ్రీ



రాయచోటి మార్చి02 తరణం ప్రతినిధి పల్స్ పోలియో ను విజయవంతం చేద్దామని అన్నమయ్య జిల్లవ్యాధి నిరోధక టీకాల అధికారి డాక్టర్ ఉషశ్రీ పిలుపునిచ్చారు. దేశవ్యాప్తంగా మార్చి 3వ తేదీ ఆదివారం అప్పుడే పుట్టిన బిడ్డ దగ్గర నుండి 5సం లోపు పిల్లలందరికీ నిర్దేశించిన పోలియో చుక్కలు బూత్ లలో పోలియో చుక్కలు వేయడం జరుగుతుంది అన్నారు.జిల్లా వ్యాప్తంగా 1602 పోలియో చుక్కల బూత్ లు ఏర్పాటు చేశామని,5 సం లోపు పిల్లలు 193946 మందికి పోలియో చుక్కలు వేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని ఇప్పటికే ఈకార్యక్రమంలో పాల్గొను వైద్య ఆరోగ్య, విద్యా, స్త్రీ శిశు సంక్షేమ శాఖల సిబ్బందికి వాలంటీర్లు కు శిక్షణ ఇచ్చామన్నారు.ఒకవేళ 3వ తేదీ ఆదివారం పోలియో చుక్కలు వేయించుకోనట్లైతే 4 మరియు 5 తేదీలు అనగా సోమ, మంగళవారం లలో సంబంధించిన బూత్ సిబ్బంది ఇంటికి వచ్చి పోలియో చుక్కలు వేస్తారని తెలిపారు. రాయచోటి పట్టణ కేంద్రం లోని ఏరియా ఆస్పత్రి నుండి నేతాజీ సర్కిల్ వరకు భారీ ర్యాలీ నిండు జీవితానికి రెండు చుక్కలు అనే నినాదాలు చేస్తూ నిర్వహించారు.కావున ప్రజలు, స్వచ్ఛంద సంస్థలు, తల్లిదండ్రులు జాతీయ పల్స్ పోలియో కార్యక్రమంలో పాల్గొని పోలియో లేని సమాజ స్థాపనకు సహకరించాలని కోరారు.ఈకార్యక్రమంలో డి.ఐ. ఓ.డాక్టర్ ఉషశ్రీ,డి.సి.హెచ్.ఎస్.డాక్టర్ డేవిడ్ సుకుమార్, డిప్యూటీ డెమో దేవ శిరోమని మరియు సిబ్బంది పాల్గొన్నారు

# శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాలలో నేషనల్ లెవెల్ టెక్ ఫెస్ట్ సాయి నైపుణ్య -2కె24 నిర్వహణ




అన్నమయ్య మార్చి 2( తరణం బ్యూరో)అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటి శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాలలో శనివారం నాడు నేషనల్ లెవెల్ టెక్నికల్ ఫెస్ట్ సాయి నైపుణ్య- 2కె24 నిర్వహించారు .ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఏ.పీ మోడల్ స్కూల్ అండ్ జూనియర్ కాలేజ్ ,సంబేపల్లి ప్రిన్సిపల్ దిలీప్ కుమార్, శ్రీ సాయి విద్యా సంస్థల అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ సుధాకర్ రెడ్డి కళాశాల అధ్యాపకులు మరియు విద్యార్థిని విద్యార్థులు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు .ఈ సదస్సుకు ఉమ్మడి కడప చిత్తూరు జిల్లాల వివిధ ఇంజనీరింగ్ కళాశాల నుండి కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగం నుండి 60 మంది విద్యార్థులు, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ విభాగం నుండి 24 మంది విద్యార్థులు, మరియు మెకానికల్ ఇంజనీరింగ్ నుండి 12 మంది విద్యార్థులు హాజరై టెక్నికల్ ప్రచురణలను సమర్పించి, మరియు టెక్నికల్ క్విజ్ పోటీలు యందు పాల్గొన్నారు.ఈ సందర్భంగా సదస్సుకు హాజరైన విద్యార్థిని విద్యార్థులను ఉద్దేశించి దిలీప్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులు ప్రణాళికబద్దంగా చదవాలని మరియు వివిధ కళాశాలలు నిర్వహించే సదస్సులలో పాల్గొనాలని చెప్పారు. టెక్నికల్ సదస్సు నందు పాల్గొనడం వలన వివిధ టెక్నికల్ అంశాలను ఒకేచోట ప్రదర్శించి, చర్చించడం వలన అనేక అంశాలపై అవగాహన కలుగుతుందని, ఆత్మన్యూనతాభావం తొలగి ఉద్యోగ ఉపాధి అవకాశాలను మెరుగు పరచుకోవడం జరుగుతుందని వివరించారు . ఈ కార్యక్రమంలో డాక్టర్ ఎం. సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి విద్యార్థి విలువలతో కూడిన విద్యను అభ్యసించి సేవాగుణం అలవర్చు కోవాలని సమాజాభివృద్ధికి తన వంతు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కళాశాల విద్యార్థిని విద్యార్థులు సాఫ్ట్వేర్ రంగంలో ,ప్రభుత్వ ప్రైవేటు సంస్థలలో , అఖిల భారత సర్వీసులు, బ్యాంకింగ్ సంస్థల యందు, వ్యాపార రంగాల్లో ఉన్నత స్థాయిలో స్థిరపడ్డారని గుర్తుచేశారు. ప్రతి సంవత్సరం అర్హులైన విద్యార్థిని విద్యార్థులకు ప్రముఖ బహుళజాతి సంస్థల యందు వందశాతం ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నామని వివరించారు. గత 22 సంవత్సరాలనుండి రాయలసీమ రీజియన్లో సాంకేతిక విద్యలో ఎన్నో గోల్డ్ మెడల్స్ మరియు ప్రతిభ అవార్డులను సాధించి యూనివర్సిటీ స్థాయిలో అగ్రస్థానాన్ని కైవసం చేసుకుందని తెలియజేశారు. ఈ సదస్సులో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి. బాలాజీ మాట్లాడుతూ ఇటువంటి టెక్నికల్ ఫెస్ట్ నందు పాల్గొనడం వలన భావ ప్రకటన స్వేచ్ఛ పెంపొందించుకుని వివిధ అంశాలపై అవగాహన పెంచుకుని కమ్యూనికేషన్ స్కిల్స్ పై పట్టు సాధించగలరని తెలిపారు .ఈ సింపోసియం నందు పోటీపడి ప్రతిభ కనబరిచిన విద్యార్థిని విద్యార్థులకు వివిధ విభాగాలలో ,ప్రశంసాపత్రాలు, మరియు జ్ఞాపికలను బహూకరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వివిధ విభాగాల అధిపతులు, అధ్యాపకులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# వివేకా హత్య కేసులో జగన్ రెడ్డి పాత్రపై విచారణ జరపాలి

## టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బత్యాల



రాజంపేట. మార్చి. 2 (తరణం ప్రతినిధి)గొడ్డలి పోటుతోనే బాబాయి చనిపోయారు అని జగన్ రెడ్డి అంత కచ్చితంగా ఎలా చెప్పారని, వివేకానంద రెడ్డి హత్య కేసులో జగన్ పాత్ర పై విచారణ జరపాలని శనివారం ఒక ప్రకటనలో మాజీ ఎమ్మెల్సీ, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి , రాజంపేట నియోజకవర్గ ఇంచార్జ్ బత్యాల చంగల్ రాయుడు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వివేకానంద రెడ్డి హత్య కేసులో జగన్ రెడ్డి పాత్రపై విచారణ జరగాలనీ అన్నారు.రాజకీయ లబ్ధికోసం వైఎస్ వివేకానంద రెడ్డిని జగన్ ముఠానే హతమార్చిందనీ పేర్కొన్నారు.గొడ్డలి పోటుతోనే బాబాయి చనిపోయారు అని జగన్ రెడ్డి అంత కచ్చితంగా ఎలా చెప్పారు ప్రశ్నించారు.సీబీఐ విచారణ పిటిషన్ వేస్తానని సునీతమ్మ అంటే జగన్ ఎందుకు ఆపారనీ,మొదట సీబీఐ విచారణ కోరిన జగన్ రెడ్డి తరువాత వద్దు అనడం వెనుక కారణాన్ని రాష్ట్ర ప్రజలకు చెప్పాలనీ డిమాండ్ చేశారు.సీఎం అయిన తరువాత జగన్ రెడ్డి సీబీఐ విచారణ పిటిషన్ ను ఎందుకు వెనక్కి తీసుకున్నారో ప్రజలకు సమాధానం చెప్పాలన్నారు.బాబాయిని చంపిన అబ్బాయిని జగన్ రెడ్డి రక్షించడం వెనుక అంతర్యం ఏమిటనీ అన్నారు.వివేకా ఎలా చనిపోయారో జగన్ కి తెలుసనీ, మరి దాన్ని ఎందుకు దాచాలనుకుంటున్నారన్నారు.జగన్ రెడ్డి సీఎం కాగానే కేసు విచారణలో పురోగతి ఎందుకు ఆగిపోయిందనీ,తన తండ్రికి న్యాయం చేయాలని కూతురు పోరాడుతుంటే తమ్ముడిని సీబీఐ అరెస్ట్ చేయకుండా జగన్ ఎందుకు అడ్డుపడ్డారన్నారు.హై ప్రొఫైల్ కేసులో కూడా ఇంత జాప్యానికి జగన్ రెడ్డి కారణం అని సునీతమ్మ చెప్పడం జరిగిందన్నారు.నిజం బయటకు రాకుండా సీఎం జగన్ రెడ్డి ఆపుతున్నారనీ,కర్నూలులో అవినాష్ ను అర్టె ఉన్న అక్కచెల్లెమ్మలకు ఏం న్యాయం చేస్తారనీ ప్రశ్నించారు.విలువలు, విశ్వసనీయత, మాట తప్పను.. మడమ తిప్పను లాంటి సోది డైలాగులు చెప్పడం ఇకనైనా వైసీపీ నాయకులు ఆపాలనీ,వివేకాను చంపిన వారిని వదిలిపెడితే మంచికి, చెడుకు అర్థం లేకుండా పోతుందన్నారు.పేదలు, పెత్తందార్లకు మధ్య యుద్ధం కాదనీ, హంతకులకు, రాష్ట్ర ప్రజలకు మధ్య యుద్ధం అన్నారు.హత్యా రాజకీయాలకు, అభివృద్ధి రాజకీయాలకు మధ్య యుద్ధం జరుగుతుందన్నారు.వంచన, మోసం, కుట్రలు, కుతంత్రాలు చేసే పార్టీకి అభివృద్ధి, సంక్షేమం చేసే పార్టీలకు మధ్య యుద్ధం అన్నారు.సునీతమ్మ చేస్తున్న న్యాయపోరాటంలో ఆమెకు టీడీపీ అండగా ఉంటుందనీ,వివేకానంద రెడ్డిని క్రూరంగా గొడ్డలితో నరికి నరికి చంపిన నరహంతకులకు శిక్ష పడకపోతే రేపు పౌరుని మాన, ప్రాణాలకు కూడా రక్షణ ఉండదన్నారు.మన మాన, ధన ప్రాణాలకు రక్షణ ఉండాలంటే కచ్చితంగా సునీతమ్మ చెప్పినట్లుగా జగన్ రెడ్డిని ఓడించాలన్నారు.

# ప్రజాస్వామ్యంపై జగన్ రెడ్డి దాడి,మూల్యం చెల్లించుకోక తప్పదు

## ..కొణతాల వెంకటరావు హెచ్చరిక



(అనకాపల్లి.మార్చి02, తరణం ప్రతినిధి)ఆంధ్రప్రదేశ్ లో ముఖ్యమంత్రి జగన్ రెడ్డి ఏలుబడిలో పౌరుల ప్రాథమిక హక్కులను హరించి వేస్తూ ప్రజాస్వామ్యానికి మూల సూత్రం చట్టం ముందు అందరం సమానమేనని, కానీ వైసీపీ ప్రభుత్వం అందుకు భిన్నంగా వ్యవహరిస్తుందని తెలుగుదేశం పార్టీ అనకాపల్లి పార్లమెంట్ మీడియా కోఆర్డినేటర్ కొణతాల వెంకటరావు వైసీపీ ప్రభుత్వం పై ఘాటుగా విమర్శలు చేశారు. ముఖ్యమంత్రి ప్రభుత్వ కార్యక్రమాల్లో ముఖ్యంగా సంక్షేమ పథకాలు ఇచ్చేటప్పుడు ప్రజల్లో పాల్గొన్న సభలలో ముఖ్యమంత్రి హోదాలో చొక్కాలు మడత పెట్టండి ఆ నీ రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేయడంతో వైసీపీ కార్యకర్తలు మీడియా ప్రతినిధులు, మీడియా సంస్థలపై దాడులకు పాల్పడుతున్నారని, ప్రతి సభలోను ఈనాడు, ఆంధ్రజ్యోతి టీవీ 5 పేరెత్తకుండా సభ ముగించడం లేదని, అంటే వాటిపై ఆయనకి ఎంత అక్క ఉందో అర్థం అవుతుందని, జగన్ రెడ్డి నవరత్నాల పేరుతో చేస్తున్న మోసపు సంక్షేమాన్ని మీడియా సంస్థలు ఎండగట్టడాన్ని జగన్ రెడ్డి తట్టుకోలేకపోతున్నారని, అంతేకాకుండా వైసీపీ ప్రభుత్వంలో జరుగుతున్న అవినీతి అక్రమాలు భూ కబ్జాలను ఎప్పటికప్పుడు వెలుగులోకి తెస్తున్నారని మీడియాపై దాడులు చేస్తున్నారని వెంకటరావు మండిపడ్డారు. అధికార బలంతో మీడియాను అణచివేసి దాడులు చేస్తూ బలపడాలనుకోవడం చేతకాని తనం అవుతుందని, ప్రజలు పక్షాన నిలుస్తున్న మీడియాపై దాడులకు పూనుకోవడం బాధాకరమని, ప్రజల కోసం వినియోగించవలసిన అధికారాన్ని మీడియా నోరు నొక్కేందుకు ఉపయోగించే వికృత సంస్కృతి మరోసారి బయటపడిందని, ప్రజాస్వామ్య సంస్థలను బెదిరించేవారు నియంతలవుతారని, వారు ప్రజాస్వామ్యవాదులు కాజాలరని, ప్రజాస్వామ్యంలో నియంతలకు చోటు ఉండదని కాలగర్భంలో కలిసిపోవాల్సిందని వెంకటరావు వ్యాఖ్యానించారు. పకృతిని, పర్యావరణాన్ని, కాపాడవలసిన ముఖ్యమంత్రి తన సభలు కోసం పచ్చని చెట్లను నరికి వేస్తున్నారని, ఒక చెట్టును పెంచడానికి సంవత్సరాలు పడుతుందని, అటువంటి చెట్లను నరికి వేస్తున్నారని, ఒక చెట్టు నుంచి కొన్ని లక్షల అగ్గిపుల్లలు తయారు చేయవచ్చు ఒక అగ్గిపుల్లతో లక్షల చెట్లను కాల్చి బూడిద చేయవచ్చు ముఖ్యమంత్రి హోదాలో జగన్ రెడ్డి చేస్తున్న అరాచకాలను ప్రజలు ముందు ఉంచుతున్న విషయాలను తట్టుకోలేక అక్రమ కేసులు బనాయించడం మీడియా అధిపతి లపై అక్రమ కేసులు బనాయించి జగన్ రెడ్డి పైశాచిక ఆనందం పొందుతున్నారని, అమరావతి ఉద్యమాన్ని 1550 రోజులుగా చేస్తున్న దీక్షలను ప్రజల్లోకి తీసుకు వెళ్తున్నారని దీన్ని కవరేజ్ చేస్తున్న విలేకరులపై అక్రమ కేసులు బనాయించారని, ప్రజల పక్షాన నిలుస్తున్న జర్నలిస్టులు, విలేకరులు, మీడియా, పత్రికలపై ప్రభుత్వం జులుం చెలాయిస్తూ పత్రికా స్వేచ్ఛను అణిచివేసే ప్రయత్నం చేస్తున్న జగన్ రెడ్డికి మూల్యం చెల్లించుకోక తప్పదని రానున్న ఎన్నికల్లో ఈ కలం నీ మెడకు చుట్టుకుంటుందని వెంకటరావు ఎద్దేవా చేశారు. విలేకరుల సమావేశంలో జిల్లా ముస్లిం మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ బాబర్ పార్లమెంటు కార్యదర్శి మల్ల గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఆదర్శ దంపతులు రక్తదానం

## -రక్త బంధం ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో



అనంతపురం మార్చి 02 (తరణం బ్యూరో)సత్య సాయి జిల్లా బత్తలపల్లి అనంతపురం కి చెందిన సిద్దిక తలసేమియా తో రక్తం తక్కువ ఉండడంతో ఒక ఆర్ డి టి హాస్పిటల్ అడ్మిషన్ అయినారు వాళ్లకి అత్యవసరంగా ఓ పాజిటివ్ బ్లడ్ కావాలని వైద్యులు తెలుపగా సోషల్ మీడియా ద్వారా రక్త బంధం ఆర్గనైజేషన్ సభ్యులు వీరయ్య ద్వారా అనిత కు తెలిసిన వెంటనే స్వచ్ఛందంగా రక్తం ఇవ్వడానికి సత్య సాయి జిల్లా ధర్మవరం నుంచి ఆర్డిటి హాస్పిటల్ బ్లడ్ బ్యాంక్ వచ్చి తాను 15వ సారి తన ద్వారా అనిత 4 వ సారి రక్తదానం చేశారు . ఈ కార్యక్రమంలో బ్లడ్ బ్యాంక్ సిబ్బంది , రక్త బంధం ఆర్గనైజేషన్ సభ్యులు , సిద్దిక కుటుంబ సభ్యులు పలుగురు ద్వారా వీరయ్య ద్వారా అనిత ను అభినందించారు. ఈ కార్యక్రమంలో దారా వీరయ్య మాట్లాడుతూ ఇప్పటివరకు 15 సార్లు రక్తదానం చేయడం జరిగింది భవిష్యత్తులో మూడు నెలలకు ఒకసారి కచ్చితంగా రక్తదానం చేస్తామని ఈ కార్యక్రమంలో తెలిపారు.

03.03_Thur-Tharanam 1-8.qxd 3/2/2024 7:32 PM Page 8



# నిర్దేశిత లక్ష్యం మేరకు అభివృద్ధి పనులను అమలు చేస్తున్నాం.

**-జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు**

**-అన్ని జిల్లాల కలెక్టర్లతో విసి ద్వారా సమీక్షించిన రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి డా|| కె.ఎస్. జవహర్ రెడ్డి**

**-ఎంఎస్ఎంఈ సర్వే పోస్టర్లను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్**




కడప, మార్చి 2 (తరణం బ్యూరో) : త్వరలో ఎన్నికల షెడ్యూలు రానున్న నేపథ్యంలో జిల్లాలోని అన్ని రకాల ఎన్నికల నిర్వహణ ఏర్పాట్ల సన్నద్ధతతో పాటు.. ప్రభుత్వ లక్ష్యం మేరకు.. అభివృద్ధి, సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు తెలిపారు.శనివారం విజయవాడ సిఎస్ క్యాంపు కార్యాలయం నుండి రెవెన్యూ, రీసర్వే మూడవ దశ, ఇనామ్ %ఢ% అసైన్డ్ భూములు, హౌస్ సైట్స్ రిజిస్ట్రేషన్స్, పీ%ఢ%ఆర్డీ, ఎన్ఆర్ఈజివి – కరువు మండలాల్లో వేజ్ జనరేషన్, తాగునీరు, పరిశ్రమల శాఖ – ఎంఎస్ఎంఈ క్లస్టర్ లకు భూమి కేటాయింపు, వైద్య ఆరోగ్యం %ఢ% కుటుంబ సంక్షేమం, జగనన్న ఆరోగ్య సురక్ష, ఆరోగ్యశ్రీ కార్డుల పంపిణీ, పల్స్ పోలియో ఇమ్యునైజేషన్ కార్యక్రమం, తదితర అంశాలపై.. అన్ని జిల్లాల కలెక్టర్ లతో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డా|| కె.ఎస్. జవహర్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు.ఈ సమావేశానికి కడప కలెక్టరేట్ బోర్డు మీటింగ్ హాలు నుంచి జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజుతో పాటు, జేసీ గణేష్ కుమార్, డిఆర్వో గంగాధర్ గౌడ్, డిప్యూటీ కలెక్టర్ ప్రత్యూష పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రయారిటీ సెక్టార్ల వారీగా జిల్లాలో జరుగుతున్న అభివృద్ధి పనుల పురోగతిని జిల్లా కలెక్టర్ ప్రభుత్వ ముఖ్య కార్యదర్శికి వివరించారు. రానున్న ఎన్నికలను జిల్లాలో సజావుగా, ప్రశాంతంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లను చేశామన్నారు. ప్రభుత్వ నిర్దేశిత లక్ష్యం మేరకు జిల్లాలో అన్ని రకాల అభివృద్ధి కార్యక్రమాలను, సంక్షేమ పథకాలను సార్థవంతంగా నిర్వహిస్తున్నామన్నారు. అలాగే ప్రభుత్వ పథకాలను ప్రజలకు అందించడంలో క్షేత్రస్థాయి అధికారులు, సిబ్బంది నుండి రోజువారీ ప్రగతిని నమోదు చేస్తున్నామన్నారు. నేటి నుండి జిల్లాలో ఎంఎస్ఎంఈ ల సర్వేని కూడా ప్రారంభిస్తున్నామన్నారు. అలాగే.. ఆదివారం పల్స్ పోలియో కార్యక్రమాన్ని నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లను సిద్ధం చేయడం జరిగిందన్నారు. వేసవిని దృష్టిలో ఉంచుకుని ఉపాధి హామీ పనుల లేబర్ కాంపోనెంట్, కూలీలకు కొరత లేకుండా తాగునీటి సదుపాయం, అలాగే గ్రామీణ పట్టణ ప్రాంతాల్లో ప్రజలకు, పారిశ్రామిక అవసరాలకు నీటి కొరత లేకుండా ముందస్తు ఏర్పాట్లు చేయడం జరుగుతోందన్నారు.ఎంఎస్ఎంఈ సర్వే పోస్టర్ల ఆవిష్కరణరాష్ట్ర ప్రభుత్వం పరిశ్రమల శాఖ, ఎంఎస్ఎంఈ డెవలప్మెంట్ కార్పొరేషన్ సంయుక్తంగా.. మార్చి 1 నుంచి 20వ తేదీ వరకు నిర్వహిస్తున్న ఎంఎస్ఎంఈల సర్వేకి సంబంధించి.. ఫార్మలైజేషన్ ఆఫ్ ఎంఎస్ఎంఈ – ఎంఎస్ఎంఈ సర్వే %ఢ% సపోర్ట్ అనే ప్రచార పోస్టర్లను జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు సంబంధిత అధికారులతో కలిసి ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో జెడ్పి సీఈఓ సుధాకర్ రెడ్డి, డ్వామా పీడీ యదుభూషన్ రెడ్డి, ఆర్డబ్ల్యూఎస్ ఎస్.ఈ. వీరన్న డిఎంహెచ్ఓ డా|| నాగరాజు, ఏపిఐఐసి జెడ్ ఎం శ్రీనివాస మూర్తి, పరిశ్రమల శాఖ జీఎం జయలక్ష్మి, సంబంధిత శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు

# 5న మండల సర్వసభ్య సమావేశం

ఒంటిమిట్ట ఫిబ్రవరి 02 తరణం విలేఖరి ఒంటిమిట్ట మండల పరిషత్ సర్వసభ్య సమావేశమును మంగళవారం ఉదయం 10:30 గంటలకు ఒంటిమిట్ట మండల ప్రజా పరిషత్ సమావేశపు మందిరంలో జరుగునని ఒంటిమిట్ట మండల పరిషత్ అభివృద్ధి అధికారి జె ఎస్ రామచంద్ర తెలిపారు. ఆయన శనివారం ఒంటిమిట్టలో మాట్లాడుతూ మండల పరిధిలోని మండల పరిషత్ సభ్యులు, మండల పరిధిలోని అన్ని శాఖల అధికారులు వీలు కలగజేసుకొని తప్పక హాజరు కావాలని కోరారు. సంబంధిత మండల శాఖ అధికారులు వారి శాఖకు సంబంధించిన పూర్తి సమాచారమును కార్యాలయానికి ముందుగా అందజేయాలన్నారు.

# ఘనంగా మహిళ దినోత్సవ వేడుకలు




కర్నూలు, మార్చి 02 ( తరణం ప్రతినిధి) అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని పట్టణానికి సమీపాన ఉన్న ఇంటర్నేషనల్ ఢిల్లీ పబ్లిక్ స్కూల్ ఆవరణలో శనివారం నిర్వహించిన వేడుకలలో పలు విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొని సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. వ్యక్తిగత గా పాడటం, వ్యక్తిగతంగా నృత్యం అలాంటి పోటీలతోపాటు ఫన్ గేమ్స్ లో కూడా ఉత్సాహంగా పాల్గొని భాహుమతులను కైవసం చేసుకున్నారు. నిత్యం ఏదో ఒక పనిలో నిమగ్నమైన తమకు ఇలాంటి పోటీలు నిర్వహించడం ద్వారా మరింత నూతన ఉత్సాహాన్ని నింపినట్టుగా ఉందని మాకు ఈ అవకాశం కల్పించిన స్కూల్ యాజమాన్యానికి హృదయపూర్వక ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన పాఠశాల చైర్మన్ కే. జే. రెడ్డి మాట్లాడుతూ తమ పాఠశాల విద్యార్థులతోపాటు వారి తల్లిదండ్రులు కూడా ఇలా చిన్నచిన్న కార్యక్రమాలు నిర్వహించి వారిలో ఉత్సాహాన్ని నింపే ప్రయత్నం చేస్తున్నందుకు ఎంతో సంతోషంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ఇంత దిగ్విజయంగా నిర్వహించిన ప్రిన్సిపల్ జస్మిత్ కౌర్ శేఖాన్ , ఉపాధ్యాయేతర సిబ్బంది కి అభినందనలు తెలియజేశారు.

# నవ్వుతూ గొంతు కోసే రకం సీఎం జగన్..

**నెల్లూరు లో వైసీపీ ఖాళీ..**

**వేమ్మి రెడ్డి ప్రభాకర్ రెడ్డి కోసం**

**నెల్లూరు వచ్చా..**

**మాజీ ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు**






నెల్లూరు మార్చి 1(తరణం బ్యూరో )రాజ్యసభ సభ్యుడు, వైకాపా నేత వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి తోపాటు పలువురు వైకాపా నాయకులు కార్యకర్తలు తెలుగుదేశం పార్టీలో చేరారు. నెల్లూరు నగరంలోని వి పి ఆర్ కన్వెన్షన్ హాల్లో శనివారం మధ్యాహ్నం టిడిపి అధినేత చంద్రబాబు సమక్షంలో రాజ్యసభ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, వారి సతీమణి ప్రశాంతి రెడ్డి, ఉప మేయర్ రూప్ కుమార్ యాదవ్ తదితరులు టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. వారికి టిడిపి అధినేత చంద్రబాబు కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. గూడూరు కి చెందిన కనుమూరు హరిచంద్ర రెడ్డి కూడా మాజీ ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ వెంట నెల్లూరుకు చేరుకుని చంద్రబాబు సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. నెల్లూరుకు చంద్రబాబు రాకతో సందడి నెలకొంది. నగరంలో ఆ ప్రాంతమంతా ఫ్లెక్సీలు, టిడిపి జెండాలతో నిండిపోయింది. జిల్లా నలుమూలల నుండి పెద్ద సంఖ్యలో మండల, గ్రామస్థాయి నాయకులు కార్యక్రమానికి తరలివచ్చారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో టిడిపి అధినేత చంద్రబాబు మాట్లాడుతూ వేమిరెడ్డి రాకతో జిల్లాలో రాజకీయాలు మారుతున్నాయన్నారు. ఆయనను పార్టీలో చేర్చుకునేందుకు తానే స్వయంగా నెల్లూరుకు వచ్చానని తెలిపారు. మచ్చలేని మనిషి వేమిరెడ్డి అని కొనియాడారు. నెల్లూరు ఎంపీ అభ్యర్థిగా వేమిరెడ్డి పోటీ చేయనున్నట్లు చంద్రబాబు స్పష్టం చేశారు. వేమ్మి రెడ్డి ప్రభాకర్ రెడ్డి టిడిపిపార్టీలో చేరింది. పేరు గౌరవం కోసం సంపాదించుకునేందుకు చేరారు. డబ్బులు సంపాదించుకునే దానికి కాదు, రాజకీయానికే గౌరవం తెచ్చే వ్యక్తి వేమ్మి రెడ్డి ప్రభాకర్ రెడ్డి, నెల్లూరు నగర డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్ న్యాయం కోసం పోరాడే వ్యక్తి, వైసిపి పార్టీలో వాళ్లకి గౌరవం దక్కలేదు అందువల్లే టీడీపీలోకి చేరారు. ఈ మధ్యన పొదలకూరు మండలంలో సోమిరెడ్డి పై వైసిపి దుండగులు గడ్డపారతో దాడి చేశారు. వివేక హత్య కేసు నిందితులను వెనకేసుకొని వస్తున్నారు. సొంత చెల్లెలకు న్యాయం చేయలేదని ఆయన విమర్శించారు. సీఎం జగన్మోహన్ రెడ్డికి మనం బానిసలం ఆయన రారాజు అన్ని రాష్ట్రాన్ని భ్రష్టు పట్టిస్తున్నారు. నెల్లూరు జిల్లాలో 10 సీట్లు తెలుగుదేశం పార్టీ భారీ మెజార్టీతో గెలుస్తుందని పేర్కొన్నారు.. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి నారాయణ, మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి,ఎమ్మెల్యే ఆనం రామనారాయణరెడ్డి, ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర యాదవ్, మాజీ ఎమ్మెల్యే సునీల్ కుమార్ ,నెల్లూరు జిల్లా అధ్యక్షులు అజీజ్, రూప్ కుమార్ యాదవ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్లు రెడ్డి,నాయకులు, కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మవిశ్వాసం ,మనోధైర్యమే విజయానికి పునాదులు

**జిల్లా సమగ్ర శిక్ష పథక అధికారి**

**డాక్టర్ అంబవరం ప్రభాకర్ రెడ్డి.**



కడప మార్చ్ 2 (తరణం విలేకరి) ఆత్మవిశ్వాసం, మనోధైర్యమే విజయానికి పునాదులు అని జిల్లా సమగ్ర శిక్ష పథక అధికారి డాక్టర్ అంబవరం ప్రభాకర్ రెడ్డి పేర్కొన్నారు.శనివారం నాడు పిఓ కాశి నాయన మరియు కలసపాడు కస్తూర్బా గాంధీ విద్యాలయమును సందర్శించి పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు రాసే విద్యార్థులతో సమావేశమై మోటివేషనల్ క్లాసెస్ ద్వారా మనోధైర్యం ,ఆత్మవిశ్వాసం కలిగిస్తున్నామని నిజ జీవితంలో విద్యార్థులు రాణించాలంటే మార్కులే ప్రామాణికం కాదని ప్రతి విద్యార్థి ఒక లక్ష్యం పెట్టుకొని లక్ష్యసాధన కోసం ప్రయత్నం చేయాలని కృషి, తపన, ఆసక్తి ఉంటే సాధించలేని ఏదీ లేదని సాధించడానికి కావాల్సిన వ్యక్తిత్వాన్ని, మనస్తత్వాన్ని అలవర్చుకోవాలని పిఓ తెలిపారు. ఆత్మవిశ్వాసం మరియు మనోధైర్యమే విజయానికి పునాదులని అందు కోసం ప్రయత్నం చేయాలని తెలిపారుఅదేవిధంగా ప్రతి విద్యార్థి మూడు లక్ష్యాలు నిర్దేశించుకోవాలని మొదటి లక్ష్యంగా మీరు నివాసం ఉండే గ్రామానికి ఆ గ్రామంలో ఉండే ప్రజలకు మీ తల్లిదండ్రులకు మీ పాఠశాలకు పాఠశాలల్లో ఉండే ఉపాధ్యాయులకు మీ ద్వారా మంచి పేరు ప్రతిష్టలు రావాలని రెండవ లక్ష్యంగా మీరు ఒక ఉన్నత లక్ష్యం చేరుకున్న తర్వాత మీరు చదివే పాఠశాలకు మీరే చీఫ్ గెస్ట్ గా విచ్చేసి అక్కడున్న విద్యార్థులనుద్దేశించి ప్రసంగించాలన్నారు. మూడవ లక్ష్యంగా ప్రతి విద్యార్థి ఒక ఉన్నత లక్ష్యం చేరుకున్న తర్వాత మీరు పెట్టే సంతకం ఒక ఆటోగ్రాఫ్ కావాలన్నారు అటువంటి ఉన్నత లక్ష్యాలు నిర్దేశించుకుని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలన్నారు.

సమాజంలో పూలు వేసే వాళ్ళు ఉంటారు మరియు రాళ్లు వేసే వాళ్ళు ఉంటారు అదే విధంగా అవమానించే వారు ఉంటారు మరియు అభినందించే వారు ఉంటారు ప్రతి విషయాన్ని పాజిటివ్ గా తీసుకొని ముందుకెళ్లినవారు సమాజంలో రాణించగలుగుతారని ప్రతి విద్యార్థి ఉద్వేగానికి గురికాకుండా ఓర్పు, నేర్పు ,సహనంతో ముందుకెళ్లాలని విద్యార్థులను ఉద్దేశించి ఆయన తెలిపారు.ప్రతి విద్యార్థి నిజజీవితంలో రాణించడానికి నాలుగు అవ లక్షణాలు ఉండాలన్నారు ప్రధానంగా మన మనస్సు ను మైండ్ ను మన అదుపులో పెట్టుకోవాలి మన మనస్సు మైండ్ మన అధీనంలో ఉంటే మన మనస్సే మనకు ఆత్మబంధువు అని మన మనస్సు మన అధీనంలో లేకపోతే మన మనస్సే మనకు ప్రబల శత్రువు అని అదే విధంగా విద్యార్థి పరీక్షల కోసం మంచి ప్రయత్నం తోటి సాధన చేయాలని తద్వారా మంచి ఫలితాలు పొందుతారని పిఓ తెలిపారు. అదేవిధంగా ప్రతి విద్యార్థి కోపతాపాలను అదుపులో చేసుకొని ఓర్పు నేర్పు సహనంగా ముందుకు పోవాలని సూచించారు. అదేవిధంగా ఆత్మవిశ్వాసము మరియు మనోధైర్యంతో చేసే పని మీద నమ్మకం తోటి ధైర్యం తోటి ప్రయత్నం చేసినప్పుడే ఫలితాలు మెండుగా ఉంటాయని తెలిపారు. కార్యక్రమంలో రిటైర్డ్ డిప్యూటీ డీఎం అండ్ హెచ్ ఓ మార్కా రెడ్డి సెక్టోరియల్ అధికారి దశరథ రామ్ రెడ్డి ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర నాయకులు రమణారెడ్డి ఉపాధ్యాయులు పిట్టిగుంట రమణారెడ్డి మరియు ప్రిన్సిపాల్ బేబీ సరోజ న విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం.

**నేటి విద్యార్థులే రేపటి భావితర పౌరులు**

**మరియు సమాజ నిర్దేశకులు.**

**శాసన మండలి సభ్యులు దేవసాని చిన్న గోవిందరెడ్డి.**






కడప మార్చి 2 తరణం (విలేకరి)శనివారం కాశినాయన మండలంలోని నరసాపురంలో ఆదర్శ పాఠశాల ప్రహరీ గోడను 45 లక్షల రూపాయల నిధులు తోటి సుందరీ కారణంగా తీర్చిదిద్దారు ఈ ప్రహరీ గోడ ప్రారంభ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా శాసనమండలి సభ్యులు డిసి గోవింద్ రెడ్డి అదే విధంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పంచాయతీరాజ్ రూరల్ డెవలప్మెంట్ సలహాదారులు నాగార్జున రెడ్డి అదేవిధంగా సమగ్ర శిక్ష జిల్లా ప్రాజెక్టు అధికారి డా.అంబవరం ప్రభాకర్ రెడ్డి పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ డిసి గోవింద్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యకు విద్యార్థులకు అధిక ప్రాధాన్యిస్తూ ప్రభుత్వ పాఠశాల దశాదిశ మారుస్తూ కావాల్సిన అన్ని రకాల మౌలిక వసతులు కల్పిస్తున్నారు ఇందులో భాగంగా నరసాపురం ఆదర్శ పాఠశాలలో ప్రహరీ గోడను అత్యంత సుందరీ కారణంగా నిర్మించారు అదేవిధంగా రాష్ట్రప్రభుత్వం విద్యార్థుల భవిష్యత్తు కోసం వేలాది కోట్ల రూపాయలు వెచ్చిస్తున్నారు దీన్ని ప్రతి ఒక్క విద్యార్థి అనుకుంటే సద్వినియోగం చేసుకొని భవిష్యత్తులో ఉన్నత స్థానం చేరుకోవాలన్నారు అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుడు నాగార్జున రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు విద్యకు మించిన ఆస్తి మరొకటి లేదని విద్యార్థులకు విధితో పాటు సంస్కారం ఉండాలన్నారు అదే విధంగా విద్యార్థులకు జగనన్న విద్యా కానుక అమ్మబడి వసతి దీవెన విద్యా దీవెన లాంటి పథకాల ద్వారా విద్యార్థుల భవిష్యత్తుకు బంగారు బాటలు వేస్తున్న రాష్ట్ర ప్రభుత్వానికి ప్రత్యేక అభినందనలు కృతజ్ఞతలు తెలియజేశారు అదే విధంగా జిల్లా సమగ్ర శిక్ష ప్రాజెక్టు అధికారి డాక్టర్ అంబవరం ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి విద్యార్థి ఒక నిర్దేశిత లక్ష్యం తోటి ఉన్నత స్థానం కోసం కృషి చేయాలన్నారు అదేవిధంగా ఈ సమాజంలో గొప్ప అవకాశాలు రావాలన్నా సమాజంలో పేదరికం పోవాలన్నా విద్యార్థులకు చదువు జ్ఞానమే మార్గమని చదువుకు మించిన ఆస్తి మరొకటి లేదని ఆయన విద్యార్థులు ఉద్దేశించి తెలిపారు ఈ కార్యక్రమంలో స్థానిక ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ సౌజన్య సమగ్ర శిక్ష ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ చంద్రశేఖరన్ మండల విద్యాశాఖ అధికారి స్థానిక సర్పంచు ఎంపీటీసీ తల్లిదండ్రుల కమిటీ చైర్మన్ సెక్టోరియల్ అధికారి దశరథ రామి రెడ్డి ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర నాయకులు రమణారెడ్డి మండల కన్వీనర్ హనుమంత్ రెడ్డి,ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

OWNED, PRINTED AND PUBLISHED BY KANAGUDURU NAGINI, PRINTED AT MARUTHI WEB PRINTERS, DOOR NO. 31/41 DEVUNI KADAPA, PATHAKADAPA, PATHAKADAPA VIL - LAGE, CUDDAPAH MANDAL, Y.S.R / KADAPA DISTRICT, ANDHRA PRADESH, PUBLISHED AT 31/41 BRAHMIN STREET, DEVUNI KADAPA, PATHA KADAPA, YSR/KADAPA-516002, DISTRICT KADAPA, ANDHRA PRADESH. EDITOR : N. ANJANEYA REDDY. RNI NO: APTEL/2016/69526, Cell : 7013748049 Email: tharanamkvsm@gmail.com.